# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

12 YEARS PEN POWER JOURNEY 2014 - 2026 ప్రశ్నించడం మన హక్కు

విశాఖపట్నం | హైదరాబాద్ | ఉభయ గోదావరి | ఎన్. టీ. ఆర్ | గుంటూరు | ప్రకాశం | నెల్లూరు | తిరుపతి | చిత్తూరు | కడప

సంపుటి : 1 సంచిక :253 పేజీలు :8 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : తిరుపతి | ఆదివారం 20 సెప్టెంబర్ 2026 | వెల : 5/-రూ ॥

VOLUME :1 ISSUE :253 PAGES :8 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED : TIRUPATI | SUN 20 SEPTEMBER 2026 | PRICE : 5/- RS

Simultaneously Published form Tirupati, Chittoor,Srikakulam,Ongole,Visakhapatnam,Kakinada,West Godavari,Bapatla,Narasarao Peta, Ongole, SPSR Nellore, Tirupati, YSR Kadapa,Circulated by : manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur,Kurnool,Anantapur


# పేదల ఆనందం చూసి నా జీవితం ధన్యమైంది

**ప్రాణం ఉన్నంతవరకు ఈ క్షణాన్ని గుర్తుపెట్టుకుంటాను: విశాఖలో చంద్రబాబు ఎమోషనల్**

- విశాఖలో 28,445 కుటుంబాలకు ఇళ్ల పట్టాల పంపిణీ
- మీ ఇంటిపై సర్వ హక్కులు మీవేనని సీఎం చంద్రబాబు భరోసా
- విశాఖను విశ్వనగరంగా తీర్చిదిద్దుతామని భారీ ప్రకటన
- గోదావరి జలాలతో నగర నీటి కష్టాలు శాశ్వతంగా తీరుస్తామని హామీ
- గత ప్రభుత్వ పాలనలో భూ కబ్జాలు, కూల్చివేతలపై తీవ్ర విమర్శలు






పెన్ పవర్ డెస్క్:విశాఖ నగరంలోని వేలాది పేద కుటుంబాల దశాబ్దాల కల నెరవేరింది. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు 'పేదలకు పట్టాభిషేకం' కార్యక్రమం ద్వారా 28,445 కుటుంబాలకు వారు నివసిస్తున్న ఇళ్లపై సర్వ హక్కులు కల్పిస్తూ పట్టాలు పంపిణీ చేశారు. శనివారం విశాఖలో జరిగిన సభలో ఆయన లబ్ధిదారులకు

- మిగతా 2లో



## సొంత నియోజకవర్గంలో పవన్ కల్యాణ్ పర్యటన.. సోమవారం నుంచే!

- పిఠాపురంలో రూ. 1,500 కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించనున్న పవన్ కళ్యాణ్
- రెండు రోజుల పాటు నియోజకవర్గంలో పర్యటించి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- రూ. 200 కోట్లతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, రూ. 80 కోట్లతో గొల్లప్రోలు వాటర్ వర్క్స్‌కు శ్రీకారం
- మహిళా సంఘాలకు రూ. 120 కోట్ల రుణాలు, మత్స్యకారులకు ఆధునిక పరికరాల పంపిణీ
- తాగునీటి పథకాలు, రోడ్ ఓవర్ బ్రిడ్జి వంటి కీలక ప్రాజెక్టులకు శంకుస్థాపన

పెన్ పవర్ డెస్క్:ఏపీ ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కల్యాణ్ తన నియోజకవర్గ అభివృద్ధిపై పూర్తి స్థాయిలో దృష్టి సారించారు. సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పిఠాపురాన్ని దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దే లక్ష్యంతో, సుమారు రూ. 1,500 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు. ఇందులో భాగంగా సోమవారం నుంచి రెండు రోజుల పాటు నియోజకవర్గంలో పర్యటించి పలు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొంటారు. పర్యటనలో భాగంగా

- మిగతా 2లో



## ఏపీ అమ్మాయిలు టీమిండియాలో ఆడాలి


- మంగళగిరిలో మహిళల ఏపీఎల్ ప్రారంభంపై మంత్రి లోకేశ్ హర్షం
- ఏపీ అమ్మాయిలు జాతీయ జట్టుకు ఆడాలన్నదే లక్ష్యమని వెల్లడి
- ట్రోఫీని ఆవిష్కరించిన నారా బ్రాహ్మణి, బ్రాండ్ అంబాసిడర్ మిథాలీ రాజ్
- వేదిక కల్పించిన ఏసీఏకు లోకేశ్ అభినందనలు
- ఏపీ నుంచి భవిష్యత్ ఛాంపియన్లు వస్తారని ఆశాభావం

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ మహిళా క్రికెటర్లు జాతీయ జట్టులో స్థానం సంపాదించాలన్నదే తన ఆకాంక్ష అని రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. రాష్ట్రంలోని మహిళా క్రికెటర్ల కలల ను సాకారం చేసేందుకు తొలిసారిగా నిర్వహిస్తున్న మహిళల ఆంధ్ర ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూఏపీఎల్) ఒక బలమైన వేదిక అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. శనివారం సాయంత్రం మంగళగిరిలో డబ్ల్యూఏపీఎల్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టోర్నమెంట్ ట్రోఫీని నారా బ్రహ్మణి, భారత మహిళా క్రికెట్ దిగ్గజం, టోర్నీ బ్రాండ్ అంబాసిడర్ మిథాలీరాజ్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ టోర్నీ ప్రారంభంపై మంత్రి నారా లోకేశ్ సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ తన

- మిగతా 2లో

## అండమాన్‌లో అల్పపీడనం.. మంగళవారం నాటికి తీవ్ర వాయుగుండం

- ఉత్తర అండమాన్ సముద్రంలో ఏర్పడిన అల్పపీడనం
- వాయుగుండంగా బలపడి ఉత్తరాంధ్ర తీరం వైపు పయనం
- సోమవారం నుంచి కోస్తాంధ్రలో భారీ వర్షాలు కురిసే అవకాశం
- తీరం వెంబడి బలమైన ఈదురుగాలులు వీస్తాయని హెచ్చరిక
- మత్స్యకారులు వేటకు వెళ్లరాదని విపత్తుల నిర్వహణ సంస్థ సూచన




పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌కు మరోసారి వర్ష సూచన వెలువడింది. ఉత్తర అండమాన్, దాని పరిసర ప్రాంతాలలో అల్పపీడనం ఏర్పడినట్లు రాష్ట్ర విపత్తుల నిర్వహణ

- మిగతా 2లో

## కర్ణాటక పర్యటనలో అమిత్ షాకు అస్వస్థత

- హుబ్బళ్లి పర్యటనలో అస్వస్థతకు గురైన అమిత్ షా
- మెడికల్ కళాశాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి గైర్హాజరు
- వైద్యుల సూచన మేరకు హోటల్‌లోనే విశ్రాంతి
- ఆయన స్థానంలో పాల్గొన్న కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి



పెన్ పవర్ డెస్క్:కర్ణాటక పర్యటనలో ఉన్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా శనివారం అస్వస్థతకు గురయ్యారు. దీంతో హుబ్బళ్లిలో ముందుగా నిర్ణయించిన కార్యక్రమానికి ఆయన హాజరు కాలేకపోయారు. వైద్యులు విశ్రాంతి తీసుకోవాలని సూచించడంతో ఆయన హోటల్‌కే పరిమితమయ్యారు. హుబ్బళ్లిలోని కేఎల్ఈ జగద్గురు గంగాధర్

- మిగతా 2లో



## భారత యువత సత్తాకు స్టార్టప్‌లే నిదర్శనం

- 20వ రోజ్‌గార్ మేళాలో 51,000 మందికి పైగా నియామక పత్రాల పంపిణీ
- భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థగా అవతరణ
- చిన్న నగరాల్లోనూ స్టార్టప్‌లు వస్తుండటం శుభపరిణామం అన్న ప్రధాని
- రూ. లక్ష కోట్లతో ప్రధాన మంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన ప్రారంభం
- కొత్తగా చేరిన ఉద్యోగులకు నిరంతర అభ్యాసంపై ప్రధాని మోదీ సూచన

- మిగతా 2లో



## తిరుమలలో వైభవంగా సాగిన గరుడ సేవ..

### రెండు లక్షల మంది భక్తులతో పోటెత్తిన మాఢవీధులు

- శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో విశిష్టమైనది గరుడ సేవ
- గరుడ వాహనంపై భక్తులను కటాక్షించిన మలయప్ప స్వామి
- లక్షలాదిగా తరలివచ్చిన భక్తులతో కిక్కిరిసిన మాడ వీధులు
- గోవింద నామస్మరణలతో మార్మోగిన తిరుమల కొండ
- భక్తుల కోసం టీటీడీ భారీ ఏర్పాట్లు, నిరంతర పర్యవేక్షణ

పెన్ పవర్ డెస్క్:తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో అత్యంత కీలక ఘట్టమైన గరుడ వాహన సేవ శనివారం రాత్రి అంగరంగ వైభవంగా, కన్నుల పండువగా జరిగింది. గరుత్మంతునిపై శ్రీదేవి, భూదేవి సమేతంగా కొలువైన శ్రీ మలయప్పస్వామి వారు తిరుమాడ వీధుల్లో విహరిస్తూ

- మిగతా 2లో



## కరవులో రైతాంగం.. దోపిడీలో కూటమి ప్రభుత్వం

- తప్పుడు హామీలతో ప్రజలను నమ్మించి కూటమి అధికారంలోకి వచ్చిందంటూ పేర్ని నాని ధ్వజం
- సూపర్ సిక్స్ హామీలు ప్రకటనలకే పరిమితం అయ్యాయని విమర్శ
- ప్రజల నుంచి ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని హెచ్చరిక

- మిగతా 2లో

## ఇంటర్ బోర్డులో డిజిటలైజేషన్, రిటైర్మెంట్ వయోపరిమితి పెంపు

- లోకేశ్ నివాసంలో ఇంటర్ బోర్డు పాలకవర్గం సమావేశం
- 1978 నుంచి జారీ చేసిన ఇంటర్ సర్టిఫికెట్లను డిజిటలైజ్ చేయాలని నిర్ణయం
- ఉద్యోగుల రిటైర్మెంట్ వయసు 60 నుంచి 62కి పెంచాలని తీర్మానం

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ విద్యారంగంలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచడమే లక్ష్యంగా వైవిధ్యమైన సంస్కరణలకు తెరలేపారు. ఉండవల్లిలోని తన నివాసంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అధ్యక్షతన జరిగిన ఇంటర్ బోర్డు 78వ పాలకవర్గ సమావేశంలో విద్యార్థుల భవిష్యత్తుతో పాటు ఉద్యోగుల సంక్షేమాన్ని పరిగణనలోకి తీసుకుంటూ

- మిగతా 2లో





## మానవత్వం చాటుకున్న కేంద్ర మంత్రి బండి సంజయ్

పెన్ పవర్ డెస్క్: రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాధి తులకు సాయమందించి కేంద్ర మంత్రి బండి సంజయ్ మానవత్వం చాటుకున్నారు. రాజీవ్ రహదారిలో ఓ కారు సిద్దిపేట నుంచి గజ్వేల్ వైపు వెళ్తుండగా డివైడర్‌ను ఢీకొని పల్టీలు కొట్టింది. భర్త డ్రైవింగ్ చేస్తుండగా.. భార్య ముందు సీట్లో, కుమార్తె వెనుక సీట్లో కూర్చున్నారు. ప్రమాద సమయంలో ఎయిర్‌బ్యాగ్‌లు తెరుచుకోవడంతో దంపతులకు ప్రాణాపాయం తప్పింది. వెనుక సీట్లో ఉన్న కుమార్తె తల, ముక్కుకు తీవ్ర గాయాలయ్యాయి.

- మిగతా 2లో




### జగన్ నిర్ణయం మార్చుకున్నారా?

వైసీపీ అధినేత వైఎస్ జగన్ రాజీపడుతున్నారా? తన నైజాన్ని పక్కన పెట్టి వచ్చే ఎన్నికల్లో విజయం కోసం నిర్ణయాలను మార్చుకోవాలని భావిస్తున్నారా? అంటే నిజమేనని అంటున్నారు. వైసీపీ నుంచి వీడిన నేతలను తిరిగి చేర్చుకునేందుకు జగన్ సిద్ధమవుతున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతుంది. వైసీపీ నుంచి వీడిన కొందరు కీలక నేతలను తిరిగి పార్టీలోకి చేర్చుకునేందుకు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సానుకూలంగా ఉన్నట్లు రాజకీయ వర్గాల్లో విస్తృత ప్రచారం జరుగుతోంది. 2024 ఎన్నికల్లో పార్టీ ఓటమి తర్వాత పలువురు సీనియర్ నాయకులు, మాజీ మంత్రులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడిన సంగతి తెలిసిందే. అయితే ప్రస్తుత మారుతున్న సమీకరణాల నేపథ్యంలో, వీరిలో కొందరు నాయకులు తిరిగి పార్టీలోకి రావడానికి ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు తెలుస్తోంది.

**రీ-ఎంట్రీకి గ్రీన్ సిగ్నల్ ఇవ్వనున్నారా?**

పార్టీ వీడిన కొందరు కీలక స్థానిక నాయకులను, మాజీ మంత్రులను తిరిగి చేర్చుకోవడం ద్వారా క్యాడర్‌లో కొత్త ఉత్సాహాన్ని నింపవచ్చని వైఎస్ జగన్ భావిస్తున్నట్లు రాజకీయ విశ్లేషణలు చెబుతున్నాయి. గతంలో వైతిరేకించినప్పటికీ, మారుతున్న పరిస్థితుల్లో కొందరు మాజీ ఎమ్మెల్యేలు, ఇతర నేతలు మళ్లీ జగన్ వైపు మొగ్గు చూపుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ముఖ్యంగా గోదావరి జిల్లాలు, ఉత్తరాంధ్ర ప్రాంతాల్లో పార్టీని బలోపేతం చేయడంపై అధినేత ప్రత్యేక దృష్టి పెట్టారు. గతంలో భీమవరం నుంచి గెలిచిన గ్రంధి శ్రీనివాస్ లాంటి నేతల రీ-ఎంట్రీ గురించిన చర్చలు పార్టీ వర్గాల్లో బలంగా వినిపిస్తున్నాయి. ఇతర పార్టీలోకి వెళ్లిన నేతలు అక్కడ సంతృప్తికరంగా లేకపోవడం, తగిన ప్రాధాన్యత లేకపోవడంతో తిరిగి ఫ్యాన్ గూటికి చేరడంపై కొందరు ముఖ్య వైసీపీ నేతలతో చర్చలు జరుపుతున్నట్లు సమాచారం అందుతుంది. అయితే ఇందులో ఎవరు వస్తారు? ఎవరిని తిరిగి పార్టీలోకి తీసుకోవాలి? అన్న విషయంపై జగన్ ఇంకా నిర్ణయం తీసుకోలేదని సమాచారం.

**పార్టీని బలోపేతం చేసే వ్యూహమే...**

ఇతర పార్టీల నుంచి లేదా సొంత గూటికి తిరిగి వచ్చే నేతల వల్ల పార్టీకి మైలేజీ పెరిగి, స్థానికంగా బలం చేకూరుతుందనుకుంటే ఖచ్చితంగా తలుపులు తెరిచే ఉంచాలనే సంకేతాలు పార్టీ అంతర్గత సమావేశాల్లో వ్యక్తమయ్యాయి. ఒకవైపు పార్టీ వీడుతున్న నేతలను ఆపుతూనే, మరోవైపు పోయిన వైభవాన్ని తిరిగి తెచ్చుకునేందుకు, స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీని సిద్ధం చేసేందుకు జగన్ తన వ్యూహాలకు పదును పెడుతున్నారు. అయితే, ఇప్పటివరకు ఈ నాయకుల రీ-ఎంట్రీలపై పార్టీ పరంగా ఎటువంటి అధికారిక ప్రకటన వెలువడనప్పటికీ, కొందరు మాజీ నేతలు మాత్రం వైఎస్ జగన్‌తో టచ్‌లోకి వెళ్లినట్లు గట్టిగా ప్రచారం సాగుతోంది. అయితే పార్టీ క్లిష్ట సమయంలో వీడిన నేతలను తిరిగి చేర్చుకోవడంపై కొందరు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. అలా చేర్చుకున్నందువల్ల పార్టీ పట్ల నిబద్ధత, అంకిత భావం కొరవడుతుందని, కష్టమైనా, నష్టమైనా నమ్ముకున్న వాళ్లకే అవకాశమివ్వాలన్న వాదన కూడా వినపడుతుంది. మరి జగన్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్నది చూడాల్సి ఉంది. జగన్ అనివార్య పరిస్థితుల్లో రాజీ పడుతున్నట్లు స్పష్టమవుతోంది. మరి ఈ వ్యూహాలు ఏ మేరకు ఫలిస్తాయో, స్థానిక ఎన్నికల్లో వైసీపీ ఏ విధంగా నిలదొక్కుకుంటుందో వేచి చూడాల్సి ఉంది.

## అండమాన్‌లో అల్పపీడనం.. మంగళవారం నాటికి తీవ్ర వాయుగుండం

- మొదటి పేజి తరువాయి

సంస్థ వెల్లడించింది. ఇది రానున్న రోజుల్లో మరింత బలపడి తీవ్ర వాయుగుండంగా మారే అవకాశం ఉందని, దీని ప్రభావంతో కోస్తాంధ్రలో భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. ప్రజలు, ముఖ్యంగా మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.విపత్తుల నిర్వహణ సంస్థ కథనం ప్రకారం, ప్రస్తుతం అండమాన్‌లో కేంద్రీకృతమైన ఈ అల్పపీడనం క్రమంగా బలపడనుంది. సోమవారం నాటికి ఇది వాయుగుండంగా, మంగళవారం నాటికి తీవ్ర వాయుగుండంగా మారే అవకాశం ఉంది. అనంతరం వాయవ్య దిశగా పయనించి, బుధవారం ఉదయానికి దక్షిణ ఒడిశా - ఉత్తరాంధ్ర తీరాలకు చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు.ఈ అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో వాతావరణం మారనుంది. ఆదివారం నుంచే రాష్ట్రవ్యాప్తంగా ఆకాశం మేఘావృతమై, పలుచోట్ల విస్తారంగా వర్షాలు పడతాయని తెలిపింది. ముఖ్యంగా సోమవారం నుంచి నాలుగు రోజుల పాటు కోస్తాంధ్రలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, తీరం వెంబడి గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది.ఈ నేపథ్యంలో రానున్న ఐదు రోజుల పాటు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని, అలల తీవ్రత ఎక్కువగా ఉంటుందని అంచనా వేస్తున్నందున మత్స్యకారులు వేటకు వెళ్లరాదని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. తీరప్రాంత ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది.

## తిరుమలలో వైభవంగా సాగిన గరుడ సేవ..

- మొదటి పేజి తరువాయి

లక్షలాది మంది భక్తులకు అభయమిచ్చారు. ఈ అపు రూప దృశ్యాన్ని కనులారా వీక్షించేందుకు తరలివచ్చిన భక్తుల "గోవిందా.. గోవిందా.." నామస్మరణలతో సప్తగిరులు మార్మోగాయి. శనివారం సాయంత్రం 6:30 గంటలకు వాహన మండపం నుంచి గరుడ వాహనంపై స్వామివారు బయటకు రాగానే, మాడ వీధుల్లోని గ్యాలరీలలో వేచి ఉన్న భక్తుల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. గజరాజులు ముందు నడుస్తుండగా, భజన బృందాలు, కోలాటాలు, జీయంగార్ల ఘోష్టి, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు అత్యంత భక్తిశ్రద్ధలతో సాగింది. భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పిస్తూ స్వామివారిని దర్శించుకుని పులకించిపోయారు.

**భక్తులతో కిక్కిరిసిన మాడ వీధులు**

గరుడ సేవను తిలకించేందుకు దేశం నలుమూలల నుంచి లక్షలాదిగా భక్తులు తరలివచ్చారు. మాడ వీధుల్లోని 1.90 లక్షల మంది సామర్థ్యం గల గ్యాలరీలు శుక్రవారం రాత్రికే భక్తులతో కిక్కిరిసిపోయాయి. గ్యాలరీలలో వేచి ఉన్న భక్తులకు టీటీడీ శనివారం ఉదయం నుంచే పాలు, అన్నప్రసాదాలు, తాగునీరు, అల్పాహారం వంటివి నిరంతరాయంగా అందించింది. సుమారు 2000 మంది శ్రీవారి సేవకులు ఈ పంపిణీ కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు సేవలందించారు.

**టీటీడీ ఉన్నతాధికారుల నిరంతర పర్యవేక్షణ**

భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా టీటీడీ ఛైర్మన్ బి.ఆర్. నాయుడు, ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి స్వయంగా మాడ వీధుల్లో పర్యటించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. జేఈవోలు శరత్, గోపీనాథ్ శిలాతోరణం వద్ద క్యూలైన్లలోని భక్తులకు అందుతున్న అన్నప్రసాదం, నీటి సరఫరాను పరిశీలించారు. సీవీఎస్వో మురళీకృష్ణ, ఎస్పీ సుబ్బరాయుడు భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ సిబ్బందికి తగిన సూచనలిచ్చారు. సుమారు 600 మంది టీటీడీ ఉద్యోగులు తిరుమలలోని 8 కీలక ప్రాంతాల్లో సెక్టోరల్ అధికారులుగా విధులు నిర్వర్తించారు.వైష్ణవ సంప్రదాయంలో గరుడ సేవకు విశిష్ట ప్రాధాన్యం ఉంది. జ్ఞాన, వైరాగ్యాలకు ప్రతీక అయిన గరుత్మంతునిపై ఉన్న స్వామివారిని దర్శించుకుంటే సర్వపాపాలు తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ అద్భుతమైన కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, పలువురు టీటీడీ బోర్డు సభ్యులు, జిల్లా కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సినీనటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అర్ధాంగి వసుంధర దేవి కూడా ఈ వేడుకకు హాజరయ్యారు.

# పేదల ఆనందం చూసి నా జీవితం ధన్యమైంది

- మొదటి పేజి తరువాయి

కన్వీనియన్స్ డీడ్స్ అందజేశారు. ఈ నిర్ణయంతో వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపామని అన్నారు. వేలాది కుటుంబాల దశాబ్దాల కల సాకారమైన వేళ వారి ముఖాల్లో వెల్లివిరిసిన ఆనందాన్ని చూసి, "మీ ముఖాల్లో ఈ ఆనందం చూస్తే నా జీవితం ధన్యమైంది. నా ప్రాణం ఉన్నంతవరకు ఈ క్షణాన్ని గుర్తుపెట్టుకుంటాను" అంటూ చంద్రబాబు భావోద్వేగంతో ప్రసంగించారు. ఇది కేవలం పట్టాల పంపిణీ కాదని, పేద ప్రజల ఆత్మగౌరవానికి, వారి పిల్లల భవిష్యత్తుకు చేస్తున్న పట్టాభిషేకం అని ఆయన అభివర్ణించారు.

**దశాబ్దాల నిరీక్షణకు తెర.. సర్వ హక్కులు మీవే!**

"కూడు, గూడు, గుడ్డ అనేది మా విధానం. 40 ఏళ్ల క్రితమే ఎన్టీఆర్ పేదలకు పక్కా ఇళ్లు ఇవ్వాలని సంకల్పిస్తే, అదే స్ఫూర్తితో మేము పనిచేస్తున్నాం" అని చంద్రబాబు గుర్తుచేశారు. దశాబ్దాలుగా సొంత కష్టార్జితంతో నిర్మించుకున్న ఇళ్లలో నివసిస్తున్నా, వాటిపై పూర్తి హక్కు లేదనే వేదనతో జీవిస్తున్న లక్షలాది మందికి ఈ పట్టాభిషేకం ద్వారా విముక్తి కల్పించామన్నారు. "నిన్నటి వరకు మీ ఇంటిపై మీకు హక్కు లేదు. కానీ ఈరోజు నుంచి మీ ఇంటి మీద సర్వ హక్కులు మీవే. ఇకపై అనుమానం లేదు, వివాదం లేదు, భయం లేదు. తిరుగులేని హక్కు మాత్రమే ఉంటుంది" అని ఆయన భరోసా ఇచ్చారు. విశాఖ నగర పరిధిలోని గాజువాక, పెందుర్తి, భీమిలి, గోపాలపట్నం సహా 111 మండలాల్లోని 399 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న 19.33 లక్షల చదరపు గజాల భూమిని క్రమబద్ధీకరించి, రూ. 8,874 కోట్ల రిజిస్ట్రేషన్ విలువైన ఆస్తిని ప్రజలకు అప్పగించామని తెలిపారు. "నిన్నటి వరకు అప్పు కావాలంటే గ్యారెంటీ లేని మీరు, ఈరోజు ఈ ప్రభుత్వం ఇచ్చిన పట్టాతో ఏ బ్యాంకులోనైనా స్వేచ్ఛగా రుణం పొందవచ్చు" అని ఆయన స్పష్టం చేశారు.

**మిగిలిన వారికీ త్వరలోనే పట్టాలు.. అధికారులకు ఆదేశాలు**

ఈ కార్యక్రమంతోనే ఆగమని, వివిధ కారణాలతో ఆగిపోయిన మరో 35 కాలనీల్లోని 10,000 కుటుంబాలకు, వివాదాల్లో ఉన్న పంచగ్రామాల పరిధిలోని 12,149 మందికి కూడా త్వరలోనే పట్టాలు అందించి శాశ్వత హక్కులు కల్పిస్తామని చంద్రబాబు సభాముఖంగా హామీ ఇచ్చారు. "దేవాలయ భూముల వివాదాలను కోర్టుల ద్వారా పరిష్కరించి, వీలైనంత తొందరగా మీ అందరికీ న్యాయం చేసే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుంది" అని ఆయన కలెక్టర్‌కు వేదిక నుంచే ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న ప్రతి పేదవాడికీ హక్కు పత్రాలు అందించి, వారి ఆత్మగౌరవాన్ని కాపాడటమే తమ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.

**దాన్ని నిర్వహించాలంటే ఏనుగును మేపినట్టే!**

గత ఐదేళ్ల పాలనపై చంద్రబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "గత ఐదేళ్లు ఒక పీడకల. రూ.10 లక్షల కోట్ల అప్పులు, ఎక్కడ చూసినా కుంభకోణాలు, భూకబ్జాలు, కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడారు. ప్రశాంతమైన ఉత్తరాంధ్రలో అలజడి సృష్టించారు. శుక్రవారం వచ్చిందంటే ఏ ఇంటిని కూలుస్తారో తెలియని భయానక వాతావరణం ఉండేది" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

"విశాఖను రాజధాని చేస్తామంటూనే, రుషికొండపై ఋషులు తపస్సు చేసిన చోట ప్యాలెస్‌లు కట్టుకున్నారు. ఆ ప్యాలెస్‌ను ఏం చేయాలో కూడా అర్థం కాని దుస్థితిలో మేమున్నాం. దాన్ని నిర్వహించాలంటే ఏనుగును మేపినంత ఖర్చు అవుతుంది" అని ఎద్దేవా చేశారు. "నాడు కబ్జాలు, కూల్చివేతలు ఉంటే.. నేడు హక్కులు, భరోసా ఇస్తున్నాం. విధ్వంసం నుంచి వికాసం వైపు, భయం నుంచి భరోసా వైపు, నిరాశ నుంచి కొత్త ఆశల వైపు రాష్ట్రాన్ని నడిపిస్తున్నాం" అని ఆయన ఉద్ఘాటించారు.

**విశాఖ ఇక విశ్వనగరం.. నీటి సమస్యకు ఎన్డీయే గ్యారెంటీ!**

విశాఖపట్నం భవిష్యత్తుపై చంద్రబాబు స్పష్టమైన దార్శనికతను ఆవిష్కరించారు. "రాబోయే రోజుల్లో విశాఖ ఒక విశ్వనగరంగా మారబోతోంది. ఇది ఇక అన్‌స్టాపబుల్. గూగుల్, రిలయన్స్ డేటా సెంటర్లు, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులతో పాటు అనేక ఐటీ పరిశ్రమలు వస్తున్నాయి. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఒక గేమ్ ఛేంజర్‌గా మారనుంది" అని ఆయన ప్రకటించారు.

విశాఖ నీటి సమస్యపై కొందరు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొడుతూ, "ఈ ఏడాది ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తగ్గినా, ముందుచూపుతో మేము పూర్తి చేసిన పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లికి నీళ్లు తెచ్చాం. ఇప్పుడు అదే కాలువను విశాఖ వరకు పొడిగించి, గోదావరి జలాలతో నగర దాహార్తిని శాశ్వతంగా తీర్చే బాధ్యత మా ఎన్డీయే ప్రభుత్వానిది. భవిష్యత్తులో విశాఖకు నీటి కొరత ఉండదు, ఇది మా గ్యారెంటీ" అని చంద్రబాబు గట్టిగా హామీ ఇచ్చారు.

**అభివృద్ధికి అండగా నిలవండి.. 2047 లక్ష్యం మనదే!**

పరిశ్రమలు తెచ్చి అవకాశాలు కల్పించడం తమ బాధ్యత అని, వాటిని అందిపుచ్చుకుని యువత ఎదగాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. "విశాఖ ఉక్కును కాపాడింది ఎన్డీయే ప్రభుత్వం. రైల్వే జోన్‌ను రియాలిటీగా మార్చింది మేము. పేదరికం లేని సమాజం, ఆర్థిక అసమానతలు తగ్గడమే మా లక్ష్యం" అని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటిని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, 'స్వచ్ఛాంధ్ర'లో భాగస్వాములు కావాలని కోరారు. "2047 నాటికి 'వికసిత భారత్'తో దేశం ప్రపంచంలో నంబర్ వన్ అవుతుంది. అదే సమయంలో 'స్వర్ణాంధ్ర 2047' లక్ష్యంతో మన రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలుపుతాం. ప్రపంచంలోనే తెలుగు జాతిని అత్యంత శక్తివంతమైన జాతిగా తీర్చిదిద్దే బాధ్యత మనందరిదీ" అని పిలుపునిస్తూ ఆయన తన ప్రసంగాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నాదెండ్ల మనోహర్, నారాయణ, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఇంటర్ బోర్డులో డిజిటలైజేషన్, రిటైర్మెంట్ వయోపరిమితి పెంపు

- మొదటి పేజి తరువాయి

అనేక కీలక నిర్ణయాలకు ఆమోద ముద్ర వేశారు. నకిలీ సర్టిఫికెట్ల అక్రమాలకు శాశ్వతంగా ముగింపు పలకాలనే దృఢ సంకల్పంతో 1978 నుంచి జారీ చేసిన ఇంటర్మీడియట్ విద్యార్థుల పత్రాలన్నింటినీ సమగ్రంగా డిజిటలైజ్ చేయాలని ప్రతిపాదించారు. భద్రతను మరింత కట్టుదిట్టం చేసేందుకు ఈ రికార్డులను అత్యాధునిక 'బ్లాక్‌చైన్ టెక్నాలజీ'తో అనుసంధానించనున్నారు.విద్యా పునర్నిర్మాణంతో పాటు ఇంటర్మీడియట్ బోర్డు పరిధిలో పనిచేస్తున్న సిబ్బందికి తీపి కబురు అందిస్తూ వారి పదవీ విరమణ వయోపరిమితిని 60 సంవత్సరాల నుంచి 62 ఏళ్లకు పెంచుతూ తుది తీర్మానం చేశారు. దీనికితోడు పరీక్షల నిర్వహణ ప్రక్రియను వేగవంతం చేసే క్రమంలో ఇన్విజిలేటర్లు, మూల్యాంకనదారుల శ్రమను గుర్తించి వారు అందుకునే భత్యాలను ఏకంగా 25 శాతం వరకు పెంచే ప్రతిపాదనకు ఆమోదం తెలిపారు.

పరీక్షల్లో విద్యార్థుల సౌకర్యార్థం థియరీ సబ్జెక్టులకు 32 పేజీల బుక్‌లెట్లను అందించనున్నారు. మూల్యాంకనంలో ఏమాత్రం అలసత్వం వహించినా లేదా తీవ్రమైన తప్పులకు పాల్పడినా సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని విద్యాశాఖ స్పష్టమైన హెచ్చరికలు జారీ చేసింది.

## భారత యువత సత్తాకు స్టార్టప్‌లే నిదర్శనం

దేశ యువత సామర్థ్యానికి, వారి సత్తాకు దేశంలోని స్టార్టప్ పర్యావరణ వ్యవస్థే ఒక గొప్ప ఉదాహరణ అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఒకప్పుడు కేవలం పెద్ద నగరాలకే పరిమితమైన స్టార్టప్‌ల కథ ఇప్పుడు చిన్న పట్టణాలకు, నగరాలకు కూడా విస్తరించిందని ఆయన పేర్కొన్నారు.

20వ రోజ్‌గార్ మేళా సందర్భంగా శనివారం ఆయన వివిధ ప్రభుత్వ సంస్థలకు కొత్తగా ఎంపికైన యువతను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా 45 ప్రాంతాల నుంచి 51,000 మందికి పైగా యువతకు నియామక పత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. "భారతదేశం నేడు ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థగా నిలిచింది. గుర్తించబడిన స్టార్టప్‌లలో దాదాపు సగం టైర్-2, టైర్-3 నగరాల్లోనే ఉన్నాయి. ఇది భారతదేశ నూతన ఆర్థిక వ్యవస్థలో గ్రామాలు, పట్టణాలు, చిన్న నగరాల నుంచి వచ్చిన యువత కూడా కీలక పాత్ర పోషిస్తున్నారని చూపిస్తోంది" అని వివరించారు. చిన్న పట్టణాలకు చెందిన యువత తమ సొంత ఆలోచనలతో కొత్త కంపెనీలను స్థాపిస్తూ, తమతో పాటు ఇతర యువతకు ఉపాధి అవకాశాలను సృష్టిస్తున్నారని ప్రశంసించారు. ప్రభుత్వ రంగంతో పాటు ప్రైవేటు రంగంలోనూ ఉపాధి అవకాశాలను వేగంగా విస్తరించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మోదీ స్పష్టం చేశారు. "ఈ లక్ష్యంతోనే సుమారు రూ. 1 లక్ష కోట్లతో 'ప్రధాన మంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన'ను ప్రారంభించాం. ఈ పథకం ద్వారా దాదాపు 2 కోట్ల మంది యువత తొలిసారిగా ఉద్యోగ రంగంలోకి ప్రవేశించే అవకాశం లభిస్తుంది. మొదటిసారి ఉద్యోగంలో చేరేవారికి రూ. 15,000 వరకు ప్రోత్సాహకం అందించడంతో పాటు, కొత్త ఉద్యోగాలను సృష్టించే యాజమాన్యాలకు కూడా ప్రోత్సాహకాలు ఉంటాయి" అని తెలిపారు.ప్రభుత్వ వ్యవస్థలో భాగం కాబోతున్న నూతన ఉద్యోగులకు ప్రధాని కీలక సూచనలు చేశారు. "మీరు, మీ తల్లిదండ్రులు ఎదుర్కొన్న ఇబ్బందులు, కష్టాలు దేశంలోని ఏ పౌరుడూ ఎదుర్కోకుండా చూడటమే మీ లక్ష్యం కావాలి. ప్రభుత్వ సేవలో చేరిన వెంటనే ఈ మిషన్‌ను మీరు చేపట్టాలి" అని పిలుపునిచ్చారు. నిరంతరం నేర్చుకోవడం, కొత్త నైపుణ్యాలు, టెక్నాలజీని అందిపుచ్చుకోవడం చాలా ముఖ్యమని ఆయన అన్నారు. ఇందుకోసం 'మిషన్ కర్మయోగి'ని రూపొందించినట్లు తెలిపారు. ఇప్పటికే 1.70 కోట్ల మంది ప్రభుత్వ ఉద్యోగులు 'ఐ-గాట్ కర్మయోగి' ప్లాట్‌ఫామ్‌లో చేరారని, కొత్తగా చేరే వారి కోసం 'కర్మయోగి ప్రారంభ్' అనే ప్రత్యేక కార్యక్రమాన్ని సిద్ధం చేశామని వివరించారు. మీరు మిమ్మల్ని ఎంతగా మెరుగుపరుచుకుంటే, దేశ పౌరులకు అంత మెరుగైన సేవలు అందించగలరని ప్రధాని పేర్కొన్నారు.

## సొంత నియోజకవర్గంలో పవన్ కల్యాణ్ పర్యటన.. సోమవారం నుంచే!

- మొదటి పేజి తరువాయి

సోమవారం, రూ. 9.59 కోట్లతో ఆధునికీకరించిన నాగులాపల్లి సమగ్ర రక్షిత తాగునీటి పథకాన్ని పవన్ కల్యాణ్ ప్రజలకు అంకితం చేయనున్నారు. మూడు దశాబ్దాల క్రితం నిర్మించిన ఈ పథకం ద్వారా చివరి గ్రామాలకు నీరు అందడం లేదన్న సమస్యకు ఈ ఆధునికీకరణతో పరిష్కారం లభించనుంది. దీని ద్వారా 52 ఆవాసాల్లోని సుమారు 97 వేల మందికి తాగునీటి కష్టాలు తీరనున్నాయి. దీంతో పాటు, పిఠాపురం పట్టణంలో ఆహ్లాదకర వాతావరణం కోసం ఏర్పాటు చేసిన 'పీఠికాపుర వనం', చందుర్తి-తాటిపర్తి బీటీ రోడ్డును కూడా ఆయన ప్రారంభించనున్నారు.మంగళవారం నిర్వహించే బహిరంగ సభలో నియోజకవర్గ రూపురేఖలు మార్చే కీలక ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయనున్నారు. పిఠాపురం ప్రజల చిరకాల వాంఛ అయిన రూ. 200 కోట్ల అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, రూ. 80 కోట్లతో గొల్లప్రోలు వాటర్ వర్క్స్, రూ. 118 కోట్లతో రోడ్ ఓవర్ బ్రిడ్జి, రూ. 323 కోట్లతో ఉప్పాడ తీర ప్రాంత రక్షణ గోడ వంటి భారీ పనులకు ఆయన శ్రీకారం చుడతారు. వీటితో పాటు జల్ జీవన్ మిషన్, అమృత్ 2.0 పథకాల కింద పలు తాగునీటి ప్రాజెక్టులకు కూడా పచ్చజెండా ఊపనున్నారు.

ఈ అభివృద్ధి పనులతో పాటు సంక్షేమ కార్యక్రమాలకు కూడా పవన్ ప్రాధాన్యత ఇస్తున్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం స్వయం సహాయక సంఘాలకు రూ. 120 కోట్ల రుణాలను అందజేయనున్నారు. ఉప్పాడ తీరప్రాంత

మత్స్యకారులకు ఆధునిక లైఫ్ జాకెట్లు, డ్రై ఫిష్ యూనిట్లు, ఐస్ బాక్సులతో కూడిన మోటార్ సైకిళ్లను పంపిణీ చేసి వారి జీవనోపాధికి భరోసా కల్పించనున్నారు. అదేవిధంగా, 89 మంది లబ్ధిదారులకు క్రమబద్ధీకరణ పట్టాలు అందించి వారి భూములపై హక్కులు కల్పించనున్నారు. ఈ రెండు రోజుల పర్యటన ద్వారా నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి పవన్ కల్యాణ్ పటిష్ఠమైన పునాదులు వేస్తున్నారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## కర్ణాటక పర్యటనలో అమిత్ షాకు అస్వస్థత

- మొదటి పేజి తరువాయి

మహాస్వామిగళు మూరుసవిర్మఠ్ మెడికల్ కాలేజీ నూతన భవనాన్ని, 1,200 పడకల కేఎల్ఈ హాస్పిటల్ అండ్ మెడికల్ రీసెర్చ్ సెంటర్‌ను అమిత్ షా ప్రారంభించాల్సి ఉంది. రూ.700 కోట్ల వ్యయంతో ఈ మెడికల్ కాలేజీ భవనాన్ని నిర్మించారు. ఈ కార్యక్రమం నిమిత్తం షెడ్యూల్ ప్రకారమే శుక్రవారం రాత్రి ఆయన హుబ్బళ్లి చేరుకుని ఒక హోటల్‌లో బస చేశారు. అయితే, శనివారం ఉదయం ఆయన అనారోగ్యానికి గురికావడంతో ఈ కార్యక్రమానికి దూరంగా ఉన్నారు. అమిత్ షా గైర్హాజరీలో కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి, కర్ణాటక వైద్య విద్యా శాఖ మంత్రి శరణ్ ప్రకాశ్ పాటిల్, మాజీ ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై ఈ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. అనారోగ్య కారణాల వల్లే అమిత్ షా ఈ కార్యక్రమానికి హాజరు కాలేకపోయారని కేఎల్ఈ సొసైటీ ఛైర్మన్ ప్రభాకర్ కోరే స్పష్టం చేశారు.

## మానవత్వం చాటుకున్న కేంద్ర మంత్రి బండి సంజయ్

- మొదటి పేజి తరువాయి

అదే సమయంలో సిరిసిల్ల వైపు వెళ్తున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రమాదాన్ని గమనించి.. వెంటనే తన వాహనాన్ని నిలిపి భద్రతా సిబ్బందితో కలిసి కారు వద్దకు వెళ్లారు. కారులో చిక్కుకున్న బాధితులను బయటకు తీసేందుకు సహకరించారు. తీవ్రంగా గాయపడిన కుమార్తెతో పాటు ఆమె తల్లిదండ్రులను తన భద్రతా సిబ్బంది వాహనంలో వెంటనే ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని కేంద్ర మంత్రి సూచించారు.

## ఏపీ అమ్మాయిలు టీమిండియాలో ఆడాలి

- మొదటి పేజి తరువాయి

సంతోషాన్ని పంచుకున్నారు. "మంగళగిరిలో తొలి మహిళల ఆంధ్ర ప్రీమియర్ లీగ్ ప్రారంభం కావడం చాలా ఆనందంగా ఉంది. యువ మహిళా క్రికెటర్లు తమ ప్రతిభను ప్రదర్శించడానికి, ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి డబ్ల్యూఏపీఎల్ బలమైన పునాది వేస్తుంది" అని ఆయన పేర్కొన్నారు.ఈ టోర్నీకి బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్న మిథాలీరాజ్‌కు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలోని క్రీడాకారిణులకు డబ్ల్యూపీఎల్, ఆ తర్వాత టీమిండియాకు ఆడే మార్గాన్ని సుగమం చేస్తున్న ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్‌ను లోకేశ్ అభినందించారు. టోర్నీలో పాల్గొంటున్న నాలుగు జట్లకు, ప్రతి క్రీడాకారిణికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ టోర్నమెంట్ ద్వారా ఆంధ్రప్రదేశ్ నుంచి భవిష్యత్ ఛాంపియన్లు ఆవిర్భవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు లోకేశ్ తన పోస్టులో పేర్కొన్నారు.

## కరవులో రైతాంగం.. దోపిడీలో కూటమి ప్రభుత్వం

అధికార పీఠం ఎక్కేందుకు ఊహాజనిత హామీలతో ప్రజలను నమ్మించి, అధికారంలోకి వచ్చాక ఆ హామీలను పూర్తిగా పక్కనబెట్టేసిందని కూటమి ప్రభుత్వంపై మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నాయకుడు పేర్ని నాని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా సాగునీరు అందక, సరైన ప్రణాళికలు లేక కరవు కోరల్లో చిక్కుకుని రైతాంగం అల్లాడిపోతుంటే... కూటమి నాయకులు మాత్రం పాలనను గాలికి వదిలేసి రాష్ట్రాన్ని దోచుకోవడంలో నిమగ్నమయ్యారని ధ్వజమెత్తారు.గతంలో జగన్ అందించిన పారదర్శక సంక్షేమ పథకాల కంటే మిన్నగా పథకాలు ఇస్తామంటూ ఇచ్చిన 'సూపర్ సిక్స్' హామీలు ఇప్పుడు ప్రకటనలకే పరిమితమయ్యాయని విమర్శించారు. ప్రభుత్వ అశాస్త్రీయ విధానాలు, మోసపూరిత వైఖరిపై నియోజకవర్గాల వారీగా ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందని, ఇప్పటికే పలు ప్రాంతాల్లో బాధితులు రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలుపుతున్నారని గుర్తుచేశారు. ఈ ప్రజాగ్రహం నుంచి తప్పించుకునేందుకే కూటమి నాయకత్వం ప్రతిరోజూ కొత్త నాటకాలకు తెరలేపుతోందని, ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోతే రాబోయే రోజుల్లో ప్రజల నుంచి కూటమి ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదని పేర్ని నాని హెచ్చరించారు.

# స్థానిక ఎన్నికలకు టీడీపీ శ్రేణులు సిద్ధం కావాలి

**- ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లాలి: ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్**





**గూడూరు,పెన్ పవర్, సెప్టెంబర్,19:**
రాబోయే స్థానిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని టీడీపీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి అన్ని పంచాయతీల్లో పార్టీ విజయానికి కృషి చేయాలని గూడూరు ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పాశం సునీల్‌కుమార్ పిలుపునిచ్చారు.కోట మండలంలోని క్లస్టర్ ఇన్‌చార్జ్ సర్వోత్తమరెడ్డి నివాసంలో మండల నాయకులు,కార్యకర్తలతోనిర్వహించినసమావేశం లో ఆయన పాల్గొని మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమకార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు చేపట్టిన డోర్ టు డోర్ కార్యక్రమం ద్వారా కొంతమేర సమాచారం ప్రజల్లోకి తీసుకెళ్లామని, అయితే పూర్తిస్థాయిలో ప్రతి ఇంటికీ ప్రభుత్వ కార్యక్రమాలను వివరించలేకపోయామని అన్నారు.గత ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో గ్రామాల్లో జరిగిన అభివృద్ధి, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు.ప్రభుత్వంచేపట్టినఅభివృద్ధిపనులనుప్ర పజలకుతెలియజేయాల్సినబాధ్యతనాయకులు,కార్యకర్తలపైఉందన్నారు.రాబోయే స్థానిక ఎన్నికలకు పార్టీ శ్రేణులంతా ఇప్పటి నుంచే సిద్ధం కావాలని, ప్రతిపంచాయతీలోపార్టీవిజయానికిసమష్టిగాకృషిచేయాలనిపిలుపునిచ్చారు.ఏప్రభుత్వంతమ గ్రామాల అభివృద్ధికి కృషి చేసిందో ప్రజలకు తెలుసునని, ప్రభుత్వఅభివృద్ధి,సంక్షేమకార్యక్రమాలను ప్రజలకు వివరించిపార్టీనిమరింతబలోపేతంచేయాలనిఎమ్మెల్యేపాశంసునీల్‌కుమార్‌సూచించారు.

# పింఛన్ల అర్హతలపై ఆరు దశల ధ్రువీకరణ పక్కాగా చేపట్టాలి

## అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్ అందేలా చర్యలు కలెక్టర్ జి. రాజకుమారి



**నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ సెప్టెంబర్ 19**
పింఛన్ల మంజూరులో ప్రభుత్వం నిర్దేశించిన ఆరు దశల ధ్రువీకరణ ( సిక్స్ -స్టెప్ వలిడేషన్ ) ప్రక్రియను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఎంపీడీవోలు, సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పింఛన్ల అర్హతలు, దరఖాస్తుల పరిశీలనపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎంపీడీఓలతో కలెక్టర్ సమీక్షించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పింఛన్ లబ్ధిదారుల ఎంపికలో కుటుంబాన్ని (హౌస్ హోల్డ్) ప్రామాణికంగా తీసుకుని ప్రభుత్వం నిర్దేశించిన ఆరు అర్హత ప్రమాణాలను తప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు. కుటుంబంలో ప్రభుత్వ ఉద్యోగి ఉండటం, నెలకు సగటున 300 యూనిట్లకు మించి విద్యుత్ వినియోగం ఉండటం, నిర్ణీత పరిమితికి మించి వ్యవసాయ భూమి కలిగి ఉండటం, పట్టణ ప్రాంతాల్లో 1,000 చదరపు అడుగులకు మించి ఆస్తి కలిగి ఉండటం, కుటుంబంలో ఆదాయ పన్ను చెల్లించేవారు ఉండటం, నాలుగు చక్రాల వాహనం కలిగి ఉండటం వంటి అంశాలను జాగ్రత్తగా పరిశీలించి అర్హతను నిర్ధారించాలన్నారు. మాగాణి భూమి మూడు ఎకరాలలోపు, మెట్ట భూమి పది ఎకరాలలోపు ఉండేలా భూ పరిమితులను పరిశీలించాలని, మాగాణి, మెట్ట భూములు కలిపి పది ఎకరాలకు మించకుండా ఉన్నాయా లేదా అనే అంశాన్ని కూడా ధ్రువీకరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. కేవలం వేర్వేరు రైస్ కార్డులు ఉన్నాయనే కారణంతో ప్రత్యేక కుటుంబంగా పరిగణించి పింఛన్ మంజూరు చేయరాదని, హౌస్‌హోల్డ్ ఆధారంగా అర్హతను పరిశీలించాల్సి ఉంటుందని తెలిపారు.
డప్పు కళాకారులు, చర్మకారులు, చేనేత కార్మికుల పింఛన్ దరఖాస్తులను ప్రభుత్వం నిర్దేశించిన వయోపరిమితి, ధ్రువీకరణ పత్రాల ఆధారంగా పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను సకాలంలో క్లియర్ చేసి, పింఛన్ల పోర్టల్‌లో డేటా అప్‌లోడ్‌కు ముందే వివరాలు, పత్రాలు, అర్హతలను పూర్తిస్థాయిలో ధ్రువీకరించాలన్నారు. ట్రాన్స్‌జెండర్లు, దివ్యాంగుల సంక్షేమానికి సంబంధించిన పింఛన్ లబ్ధిదారుల వివరాలను సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని ధ్రువీకరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.
తహశీల్దార్లు, ఎంపీడీఓలు, సాంఘిక సంక్షేమం, చేనేత, మత్స్య, మైనారిటీ సంక్షేమం తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి అర్హులైన ప్రతి లబ్ధిదారునికి పింఛన్ అందేలా, అనర్హులకు మంజూరు కాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అన్ని మండలాల ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు

# విశ్వనగర్ నూతన బ్రిడ్జి నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్

**శ్రీరామ టాకీస్ పక్కన విశ్వనగర్ బ్రిడ్జితో తీరనున్న రాకపోకల కష్టాలు: మంత్రి ఫరూక్**
**నంద్యాలలో త్వరలో విశ్వనగర్ నూతన బ్రిడ్జి పనులు**
**క్షేత్రస్థాయిలో మంత్రి ఫరూక్ పరిశీలన**





**నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ సెప్టెంబర్ 19**
నంద్యాల పట్టణ పరిధిలోని శ్రీరామ టాకీస్ పక్కనుంచి విశ్వనగర్‌కు రాకపోకలు సాగించేందుకు వీలుగా నూతనంగా నిర్మించతలపెట్టిన బ్రిడ్జి నిర్మాణ ప్రతిపాదనలు, క్షేత్రస్థాయి పరిస్థితులను రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ స్వయంగా పరిశీలించారు. స్థానిక ప్రజలు విశ్వనగర్ వెళ్లేందుకు పడుతున్న రవాణా ఇబ్బందులను గమనించిన మంత్రి, బ్రిడ్జి నిర్మాణ ప్రాంతాన్ని క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడారు. ప్రజల రాకపోకలకు ఎలాంటి ఆటంకం కలగకుండా, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని పటిష్టమైన ప్రణాళికతో చాము కాల్వపైన బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టాలని అధికారులను ఆదేశించారు.
ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల పట్టణ సర్వతోముఖాభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. శ్రీరామ టాకీస్ సమీపం నుంచి విశ్వనగర్‌కు చాముకాలువ పైన ఈ నూతన బ్రిడ్జి పూర్తయితే పరిసర ప్రాంత ప్రజల ప్రయాణ కష్టాలు శాశ్వతంగా తొలగిపోతాయన్నారు. పనులను వేగవంతం చేసి, నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత గడువులోగా పూర్తి చేయించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.
ఈ పరిశీలన కార్యక్రమంలో నంద్యాల మండల టిడిపి కన్వీనర్ మునగాల విశ్వనాథరెడ్డి, చంద్రారెడ్డి, కళ్యాణ్, టిడిపి జిల్లా ఆఫీస్ సెక్రటరీ రాజేష్ (బుజ్జి), అక్బర్ మరియు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# నంద్యాల చిన్న చెరువు కట్టపై ఘనంగా 'స్వచ్ఛ నంద్యాల' కార్యక్రమం

## స్వయంగా చెత్తను శుభ్రం చేసి శ్రమదానం చేసిన మంత్రి ఎన్ఎండీ ఫరూక్





**నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ సెప్టెంబర్ 19:**
నంద్యాల మున్సిపాలిటీ ఆధ్వర్యంలో స్థానిక చిన్న చెరువు కట్టపై 'స్వచ్ఛ భారత్ – స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ నంద్యాల' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా మంత్రి ఎన్ఎండీ ఫరూక్ స్వయంగా చేతికి గ్లౌజులు ధరించి, చీపురు పట్టి చిన్న చెరువు కట్ట పరిసర ప్రాంతాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించి శుభ్రం చేశారు. ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి శ్రమదానంలో పాల్గొని ప్రజల్లో స్ఫూర్తి నింపారు.
ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని తెలిపారు . పట్టణాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా ఉంచేందుకు ప్రజలందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహకరించాలని పిలుపునిచ్చారు. చిన్న చెరువు కట్ట ప్రాంతాన్ని పర్యాటకంగా, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలు ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా చెత్తబుట్టలను మాత్రమే వినియోగించాలని సూచించారు. పారిశుద్ధ్య కార్మికుల సేవలను కొనియాడుతూ, వార్డుల వారీగా పారిశుద్ధ్య పనులను మరింత ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ నంద్యాల ప్రతిజ్ఞ నిర్వహించారు
ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శేషన్న , స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ ఇంజనీరింగ్, శానిటరీ విభాగాల అధికారులు, పారిశుద్ధ్య సిబ్బంది మరియు స్థానిక పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో చైర్పర్సన్ మోర్ల సుప్రజా మురళి





**బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ సెప్టెంబర్ 19.**
కోవూరు శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశాల మేరకు
బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణలో నిర్వహించినటువంటి స్వర్ణాంధ్రస్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళి
ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ, పరిశుభ్రమైన పట్టణంఆరోగ్యకరమైన సమాజం లక్ష్యంగా ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, తడిపొడి చెత్తను వేర్వేరుగా సేకరించడం, చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా మున్సిపాలిటీకి సహకరించడం ద్వారా పట్టణ పరిశుభ్రతను మరింత మెరుగుపరచవచ్చని తెలిపారు.
స్వచ్ఛత అనేది కేవలం మున్సిపల్ సిబ్బంది బాధ్యత మాత్రమే కాదని, ప్రతి ఇంటి నుంచి, ప్రతి పౌరుడి నుంచి పరిశుభ్రతపై అవగాహన మరియు బాధ్యత ప్రారంభం కావాలని చైర్‌పర్సన్ పేర్కొన్నారు. బుచ్చిరెడ్డిపాలెం పట్టణాన్ని పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు మరియు సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని కోరారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఇ నమల చిన బాబు, కౌన్సిలర్ బెలూము మల్లారెడ్డి , పుట్టా లక్ష్మీకాంతమ్మ, మెప్మాసివో నర్మదా, మున్సిపల్ ఆఫీసు సిబ్బంది, మెప్మా సిబ్బంది, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు....

పెన్ పవర్
రాయలసీమ
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా | తిరుపతి | చిత్తూరు | వై.ఎస్.ఆర్. కడప

# విఆర్ఏల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తాసిల్దార్ అంబటి వెంకటేశ్వర్లు వినతిపత్రం



**బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ సెప్టెంబర్ 19.**
వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలని బుచ్చిరెడ్డిపాలెం తాసిల్దార్ అంబటి వెంకటేశ్వర్లుకు వీఆర్ఏ జేఏసీ సభ్యులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వీఆర్ఏ జూ గుంట ప్రకాష్ మాట్లాడుతూ.. తెలంగాణ తరహా స్కేల్ అమలు చేయాలని చెప్పారు. నామినేలుగా పనిచేస్తున్న వీఆర్ఏలను ఒన్ టైం సెటిల్మెంట్ వీ ఆర్ ఏ గా నియమించాలన్నారు. 70%వీఆర్ఏలను వీఆర్వో గా ప్రమోషన్ ఇవ్వాలని కోరారు. మరణించిన వీఆర్వోల కుటుంబ సభ్యులకు వయసుతో సంబంధం లేకుండా ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఇంకా ముందుకు తీసుకెళ్తామన్నారు.ఈ కార్యక్రమం లో జూగుంట చెన్నయ్య, రాధమ్మ,మేఘనా,రమణయ్య పాల్గొన్నారు.

# 20 లక్షల తో డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన



**బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ సెప్టెంబర్ 19.**
బుచ్చి పట్టణంలోని ఖాజా నగర్ ఏడవ వార్డు జమీల హాల్ వీధిలో 20 లక్షలతో డ్రైనేజీ నిర్మాణానికి స్థానిక టిడిపి నాయకులు శంకుస్థాపన చేశారు. కొబ్బరికాయలు కొట్టి డ్రైనేజీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా టిడిపి నేత సుభహాని, మాది ఎంపిటిసి పర్వీన్ మాట్లాడుతూ.. ఎన్నో సంవత్సరాల క్రితం నిర్మించిన డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడంతో నీరు పారుదల లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గతంలో ఉన్న పాలకులు కూడా పట్టించుకోలేదన్నారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించి 20 లక్షల రూపాయలు నిర్మాణానికి మంజూరు చేశారన్నారు. చెప్పిన వెంటనే పరిష్కరించిన ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి, ఎమ్మెల్యే వేంరెడ్డి ప్రశాంతి రెడ్డికి వార్డు ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు. వేమిరెడ్డి దంపతులు బుచ్చి పట్టణాన్ని కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తూ పట్టణ రూపురేఖలు మారుస్తున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు సుభహాని,మాజీ ఎంపీటీసీ పర్వీన్, జనసేన నేత మండల నాయకులు సురేష్,అక్తర్, పటాన్ మహబూబ్ బాషా, సంధాని, ఫిరోజ్, హనీస్, అల్తాఫ్, ఉస్మాన్, షఫీ, రహమాత్, తదితరులు పాల్గొన్నారు.

# మహానంది హుండీకి రూ.52.84 లక్షలు--



**నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ సెప్టెంబర్ 19**
మహానందీశ్వర స్వామివారి దేవస్థానంలో 62 రోజుల హుండీ లెక్కింపు శనివారం అభిషేక మండపంలో నిర్వహించారు. కార్యనిర్వహణాధికారి, ఉప కమిషనర్ ఎన్. శ్రీనివాస రెడ్డి, దేవస్థానం చైర్మన్ నరాల చంద్రమౌళి రెడ్డి, ధర్మకర్తల మండలి సభ్యుల ఆధ్వర్యంలో లెక్కింపు చేపట్టారు.
హుండీల ద్వారా రూ.52,38,734, అన్నప్రసాదం ద్వారా రూ.25,364, గో సంరక్షణకు రూ.19,903 కలిపి మొత్తం రూ.52,84,001 ఆదాయం లభించినట్లు అధికారులు తెలిపారు. అలాగే 12 గ్రాముల 750 మిల్లీగ్రాముల బంగారం, 142 గ్రాముల వెండి కానుకలుగా లభించాయి.
విదేశీ కరెన్సీలో ఒమన్ 100 బైసాలు, అమెరికా 26 డాలర్లు, యూఏఈ 5 దిర్హామ్‌లు, మలేషియా 11 రింగిట్లు లభించాయి. దేవస్థాన ఏఈవో మధు, పర్యవేక్షకులు శశిధర్ రెడ్డి, నీలకంఠేశ్వర రాజు, సుబ్బారెడ్డి, అర్చకులు, సిబ్బంది, సేవా సంస్థల ప్రతినిధులు, సేవకులు, యూనియన్ బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# పీ-4 స్ఫూర్తితో విద్యార్థికి సాయం



**నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ సెప్టెంబర్ 19**
పేద విద్యార్థుల ఉన్నత చదువులకు దాతలు అండగా నిలవడం అభినందనీయమని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ అన్నారు. నంద్యాల పట్టణంలోని 19వ వార్డు పొన్నాపురానికి చెందిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థి ఎడవల్లి వసంత కుమార్‌కు గోస్పాడు మండలం ఎం.కృష్ణాపురానికి చెందిన దాతలు దండే రవీంద్రనాథ్ రెడ్డి, దండే రంగశేఖర్ రెడ్డి రూ.20 వేల ఆర్థిక సాయం అందించారు.
పీ-4 నంద్యాల నియోజకవర్గ యువ వృత్తి నిపుణుడు వెంకట చెన్నయ్య సమన్వయంతో మంత్రి ఫరూక్ చేతుల మీదుగా విద్యార్థికి ఆర్థిక సాయం అందజేశారు. పేదరికం చదువుకు అడ్డంకి కాకూడదనే ఉద్దేశంతో దాతలు ముందుకు రావడం స్ఫూర్తిదాయకమని మంత్రి పేర్కొన్నారు. విద్యార్థి, కుటుంబ సభ్యులు మంత్రి ఫరూక్, దాతలు, పీ-4 ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



**నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ సెప్టెంబర్ 19**
నంద్యాల పార్లమెంట్ పరిధిలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సిఫారసుల మేరకు మంజూరు అయిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి శనివారం నంద్యాల బొమ్మలసత్రం లోని ఎంపీ కార్యాలయంలో బాధితులకు చెక్కులు అందజేశారు.
నంద్యాల షేక్. అబ్దుల్ రసూల్ కు రూ. 65879 లు, పాణ్యం దూదేకుల సిద్ధమ్మ కు రూ. 31084 లు, పాణ్యం ముల్లా ఫయాజ్ ఉసెన్ కు రూ. 33625 లు, ఆళ్లగడ్డ కె. నాగిరెడ్డి కీ రూ. 22101లు, బనగానపల్లె ఎస్. బాల తిమ్మారెడ్డి (డెత్ ) కి రూ. 1,23,370 లు, డోన్ మలిరెడ్డి శ్రావణి కి రూ. 81238 లు, కోవెలకుంట్ల సుంకేసుల ప్రభావతి కి రూ. 77134 లు, నంద్యాల కోనేటి చిన్నమ్మ కు రూ. 74356 లు, మహానంది పసుపులేటి నాగప్రసాద్ కు రూ. 82984 లు, నంద్యాల కె. లక్ష్మీదేవి కీ రూ. 69846 లు, నంద్యాల శిరిగిరి త్రివేణి కీ రూ. 1,05,850 లు, పాణ్యం కె. వెంకటరెడ్డి కీ రూ. 42595 లు, నంద్యాల కుమ్మరి రామసుబ్బయ్య కు రూ. 69258 లు, పాణ్యం సయ్యద్ ఉసెన్ కు రూ. 68818 లు, నంద్యాల కె. గిరిజా బాయ్ కీ రూ. 33800 లు, నంద్యాల లక్ష్మి తులసి రెడ్డి (డెత్ ) కు రూ. 30795 లు, నంద్యాల పగిడేలా పాపిరెడ్డి కి రూ. 52800 లు, డోన్ ఎ. చంద్రశేఖర్ రెడ్డి కి రూ. 95185 లు, నంద్యాల షేక్. మౌలాలి కి రూ. 30000 లు, ఆళ్లగడ్డ పచ్చర్ల రాముడు కు రూ. 30000 లు, దీబగుంట్ల జి. విజయ నరసింహుడు కు రూ. 61441 లు, నందికొట్కూరు పి. రమణమ్మ కు రూ. 51811 లు, నంద్యాల ఎం. వెంకటసుబ్బన్న కు రూ. 1,20,962 లు, పాణ్యం జి. కృష్ణవేణి కి రూ. 70000 లు ఇలా మొత్తం 24 మందికి రూ. 15,24,932 లక్షల చెక్కులను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అందజేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందుకున్న భాధితులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు, నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కోట బస్టాండ్‌లో బస్సుల కొరత.. ప్రయాణికుల అవస్థలు

## రెండు గంటలుగా గూడూరు, నెల్లూరు వైపు సర్వీసులు లేక ఇబ్బందులు





**గూడూరు, పెన్ పవర్, సెప్టెంబర్,19:**
కోట ఆర్టీసీ బస్టాండ్‌లో శనివారం బస్సుల కొరతతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గూడూరు, నెల్లూరు తదితర ప్రాంతాలకు వెళ్లే బస్సులు సుమారు రెండు గంటల పాటు అందుబాటులో లేకపోవడంతో ప్రయాణికులు బస్టాండ్‌లో నిరీక్షించాల్సి వచ్చింది. అత్యవసరంగా వెళ్లాల్సిన వారు చివరకు ప్రత్యామ్నాయ రవాణా మార్గాలను ఆశ్రయించాల్సి వచ్చింది.
తిరుమల బ్రహ్మోత్సవాల నేపథ్యంలో సాధారణ సర్వీసులతో పోలిస్తే సుమారు 10 బస్సులు తక్కువగా నడుస్తున్నట్లు సమాచారం. దీంతో కోట బస్టాండ్‌లో బస్సుల కోసం వేచి ఉన్న ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తాయి. బస్సులు ఎప్పుడు వస్తాయనే విషయంపై స్పష్టమైన సమాచారం అందకపోవడంతో ప్రయాణికులు అయోమయానికి గురయ్యారు.
అదేవిధంగా కొంతసేపు బస్టాండ్‌లో కంట్రోలర్ అందుబాటులో లేకపోవడంతో ప్రయాణికులకు సర్వీసులపై సమాచారం అందించే వారు లేక ఇబ్బందులు మరింత పెరిగాయి.
పండుగలు, బ్రహ్మోత్సవాల సమయంలో ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా అదనపు సర్వీసులు ఏర్పాటు చేయడంతో పాటు, గూడూరునెల్లూరు మార్గాల్లో కనీస అవసరాలకు సరిపడా బస్సులను నిరంతరం అందుబాటులో ఉంచాలని ప్రయాణికులు ఆర్టీసీ అధికారులను కోరుతున్నారు.

# మృతుని కుటుంబానికి విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆర్థిక సాయం

## రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేత

**శ్రీకాళహస్తి, పెన్ పవర్, సెప్టెంబర్ 19:**
శ్రీకాళహస్తి విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం సభ్యుడు, ముతరాసపాలెంకు చెందిన గోపాల్ ఆచారి మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని సంఘం నాయకులు పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. గోపాల్ ఆచారి మరణవార్త తెలుసుకున్న సంఘం అధ్యక్షులు మోహనాచారి, కార్యదర్శి చంద్ర ఆచారి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు మృతుని కుటుంబాన్ని కలిసి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.
ఈ సందర్భంగా కుటుంబానికి అండగా నిలుస్తూ రూ. 10,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆపద సమయంలో బాధిత కుటుంబాలకు సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని నాయకులు తెలిపారు. సంఘ సభ్యుల సంక్షేమంతో పాటు వారి కుటుంబాలకు అవసరమైన సమయంలో సహాయ సహకారాలు అందించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు.



# ఉపాధ్యాయ గణపతి పాటకు విశేష స్పందన



**శ్రీకాళహస్తి, పెన్ పవర్ ,సెప్టెంబర్ 19:**
పట్టణంలోని బాబు అగ్రహారం వద్ద నవభారత్ యువజన సంఘం ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ గణపతి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. విద్యార్థులు, యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా, ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని జీవితంలో మంచి మార్గంలో ముందుకు సాగాలనే సందేశంతో రూపొందించిన ప్రత్యేక పాటకు విశేష స్పందన లభిస్తోంది.

**మాదకద్రవ్యాలకు దూరంగా.. లక్ష్యాల వైపు అడుగులు**
యువతనుచైతన్యపరిచేలారూపొందించినఈపాటలోమాదకద్రవ్యాలు,చెడువ్యసనాలకుదూరంగాఉండాలని,సమాజానికిఉపయోగపడేవిధంగాతమ భవిష్యత్తునుతీర్చిదిద్దుకోవాలనిసందేశాన్ని అందించారు.పాటలోనిభావంయువతనుఆలోచింపజేసేలాఉండటంతో స్థానికంగా మంచి ఆదరణ లభిస్తోంది.
శ్రీకాళహస్తి కావమ్మగుడి వీధికి చెందిన గంగపుత్ర గాంధీ, పాటలరచయిత,కవి,యూట్యూబ్‌డైరెక్టర్‌గాఈసందేశాత్మకపాట నురచించి,చిత్రీకరించారు.యువతలో మార్పు తీసుకురావాలనే ఉద్దేశంతో సామాజిక బాధ్యతతో ఈ పాటను రూపొందించినట్లు తెలిపారు. పాటకు గరికపాటి లిఖిత్ సాయి ఎడిటింగ్‌ను చక్కగా నిర్వహించారు.

**డీఎస్పీ అభినందనలు.. ఆకాశవాణి ప్రతినిధుల ప్రశంసలు**
సామాజిక సందేశంతో రూపొందించిన ఈ పాటను పరిశీలించినశ్రీకాళహస్తిడీఎస్పీనరసింహమూర్తిఅభినందించారు అలాగేఆల్ఇండియారేడియోప్రతినిధులుపాటలోనిసామాజికసందేశాన్నిప్రశంసించి,గంగపుత్రగాంధీనిఇంటర్వ్యూ చేశారు.ప్రజల నుంచి వస్తున్న ఆదరణ, పాటను ప్రదర్శించాలనే కోరిక మేరకు ప్రతిరోజూ సాయంత్రం 7 గంటల నుంచి ఈ పాటను ప్రదర్శిస్తున్నట్లు నవభారత్ యువజన సంఘం సభ్యులు తెలిపారు. యువతను సన్మార్గంలో నడిపించేందుకు ఇటువంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడ్డారు.

**గంగపుత్ర గాంధీకి ఘన సన్మానం**
సామాజిక చైతన్యాన్ని పెంపొందించేలా సందేశాత్మక పాటను రూపొందించిన సందర్భంగా నవభారత్ యువజన సంఘం ఆధ్వర్యంలో గంగపుత్ర గాంధీని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనను అభినందిస్తూ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నవభారత్ యువజన సంఘం అధ్యక్షులు గరికపాటి రమేష్ బాబు, న్యాయవాది గుమ్మల్ల రాజేశ్వరరావు, ప్రముఖ వ్యాపారవేత్త ఓరుగంటి నాగేశ్వరరావు, హెల్పింగ్ హ్యాండ్స్ అధినేత మునీర్ భాష, సంఘం సభ్యులు చక్రాల మహేష్, బాబా ఫరీద్, రెడ్డి జగదీష్, బాలిశెట్టి శ్రీనివాసులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కోకిల చందు, జనసేన నాయకులు గరికపాటి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మాక్ ఎన్నికలు

## ప్రజాస్వామ్యంపై అవగాహనకు వినూత్న కార్యక్రమం





**శ్రీకాళహస్తి, పెన్ పవర్, సెప్టెంబర్ 19:**
ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల ప్రక్రియ, ఓటు హక్కు ప్రజాస్వామ్య విలువలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ద స్కూల్‌లో శనివారం 7, 8 తరగతి విద్యార్థులకు మాక్ (నమూనా) ఎన్నికలను నిర్వహించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఎంతో ఆసక్తిని కలిగించింది.
పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. విశాల మాట్లాడుతూ.. విద్యార్థులకు ఎన్నికల ప్రక్రియపై ప్రత్యక్ష అనుభవం కల్పించాలనే ఉద్దేశంతో మాక్ ఎన్నికలు నిర్వహించినట్లు తెలిపారు. నాలుగు పార్టీల తరపున విద్యార్థులు అభ్యర్థులుగా పోటీ చేయగా, స్నేహపూర్వక వాతావరణంలో బ్యాలెట్ ఓటింగ్ విధానంలో ఎన్నికలు నిర్వహించినట్లు పేర్కొన్నారు.
ఉదయం ప్రార్థనా సమయంలో నామినేషన్ పత్రాల సమర్పణ, పరిశీలన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పోటీ చేసిన విద్యార్థులు తమ మేనిఫెస్టోలో పొందుపరిచిన అభివృద్ధి కార్యక్రమాలను తోటి విద్యార్థులకు వివరించారు. ప్రచారం అనంతరం మధ్యాహ్నం పోలింగ్ నిర్వహించి, విద్యార్థులు తమకు నచ్చిన అభ్యర్థులకు బ్యాలెట్ పద్ధతిలో ఓట్లు వేశారు.
అనంతరం ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఓట్ల లెక్కింపు చేపట్టి విజేతలను ఎన్నికల అధికారులు ప్రకటించారు. విజేతలైన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఎన్నికల విధానం, ఓటు విలువ, ప్రజాస్వామ్యంలో బాధ్యతాయుతమైన పౌరులుగా వ్యవహరించాల్సిన ఆవశ్యకతపై అవగాహన కల్పించారు.
కార్యక్రమంలో సాంఘికశాస్త్ర ఉపాధ్యాయులు ఎస్. బాలచందర్, గాయత్రి, హెలెన్ దోరతితో పాటు ఉపాధ్యాయ బృందం పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సహజ వ్యవసాయంతో నేల ఆరోగ్యం.. రైతుకు మేలు

**పి ఎం డి ఎస్ విత్తన కిట్ల పంపిణీతో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన**
**నేలను కాపాడుదాం.. రైతును బలోపేతం చేద్దాం: జనసేన నాయకులు దండి నరేంద్ర**





**శ్రీకాళహస్తి రూరల్, పెన్ పవర్, సెప్టెంబర్ 19:**
ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జనసేన నాయకులు దండి నరేంద్ర పేర్కొన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని రైతులను సహజ వ్యవసాయం వైపు ప్రోత్సహించేందుకు వ్యవసాయ శాఖ సహకారంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ,పీ ఎం డి ఎస్ విత్తన కిట్ల ప్రాధాన్యతను రైతులకు వివరిస్తున్నట్లు తెలిపారు.
సహజ వ్యవసాయం ద్వారా నేల సారవంతతను కాపాడటంతో పాటు నాణ్యమైన పంటల ఉత్పత్తికి అవకాశం ఉంటుందని దండి నరేంద్ర వివరించారు. తొలి వర్షాలను సద్వినియోగం చేసుకునేలా పి ఎం డి ఎస్ విత్తన మిశ్రమాన్ని వినియోగించడం ద్వారా నేలలో తేమ, పచ్చదనం, సేంద్రియ పదార్థం, జీవసారం పెంపొందించేందుకు దోహదపడుతుందని తెలిపారు. సుమారు 30 నుంచి 35 రకాల విత్తనాల మిశ్రమంతో పంటల వైవిధ్యం పెరిగి, నేల ఆరోగ్యానికి మేలు చేకూరుతుందని పేర్కొన్నారు.

**జగ్గరాజుపల్లి రైతుల ఆసక్తికి అభినందనలు**
శ్రీకాళహస్తి మండలం జగ్గరాజుపల్లి గ్రామానికి చెందిన రైతులు శ్రీ చిన్న రాయుడు, శ్రీ రామయ్య పి ఎం డి ఎస్ విత్తన కిట్లను స్వీకరించారు. సహజ వ్యవసాయం వైపు రైతులు ఆసక్తి చూపడం అభినందనీయమని దండి నరేంద్ర అన్నారు. రైతులు సంప్రదాయ, ప్రకృతి ఆధారిత సాగు పద్ధతులపై అవగాహన పెంచుకుని నేల ఆరోగ్యాన్ని కాపాడాలని సూచించారు.
ఒక్కో పీ ఎం డి ఎస్ కిట్‌లో 10 కిలోల విత్తన మిశ్రమం ఉంటుందని, ఎకరానికి అవసరమయ్యే పరిమాణం పంట రకం, స్థానిక పరిస్థితులను బట్టి మారవచ్చని తెలిపారు. పి ఎం డి ఎస్ విత్తన కిట్లు అవసరమైన రైతులు దండి నరేంద్ర 9676935556నుసంప్రదించవచ్చని వెల్లడించారు.
"సహజ వ్యవసాయం.. ఆరోగ్యకరమైన ఆహారం.. ఆరోగ్యకరమైన సమాజం. బలమైన రైతు.. వికసిత్ భారత్‌కు బలమైన పునాది" అని దండి నరేంద్ర పేర్కొన్నారు.

# ఘనంగా పోషణ మాసోత్సవాలుగర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారంపై అవగాహన







**శ్రీకాళహస్తి రూరల్, పెన్ పవర్ సెప్టెంబర్ 19:**
శ్రీకాళహస్తి రూరల్ మండలంలోని మద్దిలేడు, ముద్దుమూడి గ్రామాల అంగన్వాడీ కేంద్రాల్లో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవాలను ఘనంగా నిర్వహించారు. సీడీపీఓ శాంతిదుర్గ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు, చిన్నారులకు పౌష్టికాహారం ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు.
ఈ సందర్భంగా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ గ్రేడ్1 సూపర్‌వైజర్ హరిత మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు, చిన్నారుల ఆరోగ్యానికి సమతుల్యమైన పౌష్టికాహారం ఎంతో అవసరమని తెలిపారు. ముఖ్యంగా గర్భధారణ నుంచి చిన్నారుల జీవితంలోని తొలి వెయ్యి రోజులు వారి శారీరక, మానసిక ఎదుగుదలకు అత్యంత కీలకమైనవని పేర్కొన్నారు.
పిల్లల వయసుకు అనుగుణంగా పౌష్టికాహారం అందించడం, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికల్లో పోషకాహార లోపం రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న వివిధ పోషకాహార సేవలు, పోషక పదార్థాల వినియోగం గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.
ప్రగతి సంస్థ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ స్థానికంగా సులభంగా లభించే ఆకుకూరలు, కాయగూరలు, పండ్లు, చిరుధాన్యాలు, పోషక విలువలు కలిగిన ఆహారపదార్థాలను నిత్యఆహారంలోభాగంగా చేసుకోవాలని సూచించారు.
సంప్రదాయ ఆహార పదార్థాలతో ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని కోరారు.కార్యక్రమంలో భాగంగా వివిధ రకాల పౌష్టికాహార పదార్థాలు, పిండివంటలతో ఏర్పాటు చేసిన ప్రదర్శన ఆకట్టుకుంది. గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహార పదార్థాలను పంపిణీ చేశారు. ఆరోగ్య విలువలతో కూడిన ఆహార పదార్థాల ప్రదర్శన ద్వారా పోషకాహారంపై ప్రజల్లో అవగాహన పెంపొందించారు.
ఈ కార్యక్రమంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనూష, మంగళపూడి డిజిటల్ అసిస్టెంట్ రమేష్, పంచాయతీ కార్యదర్శి మహేష్, వెల్ఫేర్ అసిస్టెంట్ మురళీకృష్ణ, అంగన్వాడీ సిబ్బంది కళావతి, రంగమ్మ, మాధవి, సుబ్బమ్మ, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఒత్తిడి లేని విద్యే ఫిన్లాండ్ విధానంఆడుతూ పాడుతూ నేర్చుకోవడమే

## అక్కడి విద్యా విధానం కయ్యూరు బాలసుబ్రమణ్యం

**తొట్టంబేడు, పెన్ పవర్ ,సెప్టెంబర్ 19:**
విద్యార్థులపై ఒత్తిడి లేకుండా, ఆడుతూ పాడుతూ ఆనందంగా నేర్చుకునే విధానం ఫిన్లాండ్‌లో అమలవుతోందని దిగువ సాంబయ్యపాళెం ఫౌండేషన్ స్కూల్ ఉపాధ్యాయులు కయ్యూరు బాలసుబ్రమణ్యం తెలిపారు. పెద్దకన్నలి క్లస్టర్ సమావేశంలో ఆయన ఫిన్లాండ్ విద్యా అధ్యయన పర్యటనలో తాను గమనించిన అంశాలను తోటి ఉపాధ్యాయులతో పంచుకున్నారు.
ఫిన్లాండ్‌లో విద్యార్థుల సృజనాత్మకత, ఆసక్తి, ఆలోచనా శక్తికి ప్రాధాన్యత ఇస్తూ బోధనా విధానాలను కొనసాగిస్తున్నారని ఆయన వివరించారు. పాఠ్యాంశాలను కేవలం పుస్తకాలకే పరిమితం చేయకుండా,అనుభవాత్మకంగా మరియు ఆసక్తికరంగా నేర్పించే విధానం విద్యార్థుల్లో అభ్యసన పట్ల ఆసక్తిని పెంచుతుందని తెలిపారు.
సమావేశం అనంతరం ఫిన్లాండ్ విద్యాపర్యటనకు వెళ్లివచ్చినక య్యూరు బాలసుబ్రమణ్యం ను ప్రధానోపాధ్యాయురాలు లత ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.





**ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ**
తొట్టంబేడు మండలం నుంచి ఫిన్లాండ్ విద్యా విధానాన్ని అధ్యయనం చేసే అవకాశం బాలు పొందడంమండలానికే గర్వకారణమని కొనియాడారు. విదేశీ విద్యా విధానంలోని మంచి అంశాలను స్థానిక విద్యావ్యవస్థలోనూ అన్వయించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆమె ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో క్లస్టర్ పరిధిలోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# స్వచ్ఛాంధ్రతోనే స్వర్ణాంధ్ర సాధ్యం

## ప్రతి పౌరుడి భాగస్వామ్యంతో పరిశుభ్రమైన రాష్ట్ర నిర్మాణం

**శ్రీకాళహస్తి, పెన్ పవర్, సెప్టెంబర్ 19:**
పరిశుభ్రమైన పరిసరాలతో ఆరోగ్యవంతమైన, అభివృద్ధి చెందిన ఆంధ్రప్రదేశ్‌ను నిర్మించడమే స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ఎస్వీఏ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.బి. వాణిశ్రీ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెలా మూడవ శనివారం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం శ్రీకాళహస్తి ఎస్వీఏ ప్రభుత్వ కళాశాలలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు.
కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కళాశాల ఆవరణలోని చెత్తాచెదారాన్ని తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా మార్చారు. పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ, పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని వివరించారు.
ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.బి. వాణిశ్రీ మాట్లాడుతూ స్వచ్ఛతకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చని అన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం కేవలం ప్రభుత్వ కార్యక్రమంగా కాకుండా ప్రజా ఉద్యమంగా మారాలని ఆకాంక్షించారు. ప్రతి పౌరుడు బాధ్యతగా భాగస్వామి అయినప్పుడే పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన, అభివృద్ధి చెందిన స్వర్ణాంధ్రప్రదేశ్ సాకారం అవుతుందని తెలిపారు.అనంతరం కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు రాష్ట్ర అభివృద్ధి, పరిశుభ్రత పరిరక్షణకు తమ వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. కళాశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు సమాజంలోనూ స్వచ్ఛతపై అవగాహన కల్పిస్తామని ప్రతిజ్ఞ చేశారు.





ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి. గంగారామ్, ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ టి. సునీత, డాక్టర్ పి. గాయత్రి, డాక్టర్ కే. శ్రీదేవి, డాక్టర్ బాపనయ్య, డాక్టర్ రవి ప్రసాద్, డాక్టర్ సతీష్, శ్రీమతి ఎస్. పద్మావతి తదితర అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# అవార్డుల సిరులు తెచ్చిన 'సిరి'! జిల్లా స్థాయి సైన్స్ సెమినార్‌లో ప్రథమ బహుమతి.. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

**శ్రీకాళహస్తి, పెన్ పవర్, సెప్టెంబర్ 19:**
శ్రీకాళహస్తి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని సిరి ప్రతిభను చాటుకుంది. తిరుపతిలో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ సెమినార్ పోటీల్లో ప్రథమ బహుమతి సాధించి, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది.
విద్యార్థినుల్లో శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని, సృజనాత్మకతను పెంపొందించేందుకు నిర్వహించిన ఈ పోటీలో సిరి ప్రతిభ కనబరిచి పాఠశాలకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకొచ్చింది. ఆమె సాధించిన విజయంపై పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా పుత్తూరు ఉప విద్యాశాఖాధికారి సిరిని అభినందించి, విద్యార్థులు చదువుతో పాటు ఇలాంటి విజ్ఞాన,



ప్రతిభా పోటీల్లో చురుకుగా పాల్గొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం సిరిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు పాల్గొని



సిరికి అభినందనలు తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలోనూ సిరి ప్రతిభ కనబరచి మరిన్ని విజయాలు సాధించాలని వారు ఆకాంక్షించారు.

# విద్యతో వెలుగులుడ క్రీడలతో విజయాలువిద్యార్థుల క్రీడా ప్రతిభకు కొట్టే సాయి ప్రసాద్ ప్రోత్సాహంశ్రీ జ్ఞాన ప్రసూనాంబ నర్సింగ్ కళాశాల విద్యార్థులకు క్రీడా సామగ్రి పంపిణీ







**శ్రీకాళహస్తి, పెన్ పవర్, సెప్టెంబర్ 19:**
విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి విద్యతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని శ్రీకాళహస్తీశ్వర స్వామివారి దేవస్థానం చైర్మన్, జనసేన పార్టీ నాయకులు కొట్టే సాయి ప్రసాద్ పేర్కొన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసి, వారిని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో జనసేన పార్టీ ఆధ్వర్యంలో శనివారం శ్రీ జ్ఞాన ప్రసూనాంబ నర్సింగ్ కళాశాల విద్యార్థులకు క్రీడా సామగ్రిని పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా కొట్టే సాయి ప్రసాద్ మాట్లాడుతూ, "విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించినప్పుడే విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం సంపూర్ణంగా సాధ్యమవుతుంది" అన్నారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, సమయపాలన వంటి విలువలను పెంపొందిస్తాయని తెలిపారు.
యువత ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకొని చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక రంగాల్లోనూ ప్రతిభ కనబరచాలని ఆయన ఆకాంక్షించారు. విద్యార్థులకు అవసరమైన ప్రోత్సాహం, సహకారం అందించేందుకు దేవస్థానం తరఫున తగిన కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తే సేవా లక్ష్యం క్రీడా మైదానంలో ప్రతి అడుగు విజయానికి బాట కావాలి అని పేర్కొంటూ విద్యార్థులను ఉత్సాహపరిచారు. క్రీడా సామగ్రి అందడంతో విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కుమార్, జయప్రకాష్, మహేష్, గరికపాటి చంద్ర, చిరంజీవి, పసుపులేటి నవీన్, పర్వతాల హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఏకాంత సేవ ఉయ్యాలకు బంగారు తాపడం
## భక్తితో స్వామివారికి బంగారు తాపడం సమర్పించిన దాత లోకేష్ యాదవ్

**శ్రీకాళహస్తి, పెన్ పవర్, సెప్టెంబర్ 19:**
శ్రీకాళహస్తీశ్వర స్వామి, శ్రీ జ్ఞానప్రసూనాంబ అమ్మవారి ఏకాంత సేవ ఉయ్యాలకు బంగారు తాపడం సమర్పించారు. భక్తి, ఆధ్యాత్మిక సేవాభావంతో దాత శ్రీ లోకేష్ యాదవ్ ఈ బంగారు తాపడం చేయించి ఆలయానికి సమర్పించారు.
ఈ సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామివారి దేవస్థానం ఆలయ చైర్మన్ శ్రీ సాయి కొట్టే ప్రసాద్, ఆలయ నిర్వహణ అధికారి శ్రీ వెంకటేశ్వర్లు దాత లోకేష్ యాదవ్‌ను అభినందించారు. స్వామివారి పట్ల భక్తిశ్రద్ధలతో ఏకాంత సేవ ఉయ్యాలకు బంగారు తాపడం సమర్పించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఆలయ ఆధ్యాత్మిక వైభవాన్ని మరింత పెంచేలా భక్తులు చేస్తున్న సేవలు స్ఫూర్తిదాయకమని తెలిపారు. భక్తిశ్రద్ధలతో ఏకాంత సేవ అనంతరం దాత లోకేష్ యాదవ్ స్వామివారి, అమ్మవారి



ఏకాంత సేవలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామివారికి, అమ్మవారికి సేవలు సమర్పించారు.
ఏకాంత సేవలో పాల్గొన్న దాతతో పాటు భక్తులకు ఆలయ



అధికారులు శ్రీకాళహస్తీశ్వర స్వామి, శ్రీ జ్ఞానప్రసూనాంబ అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు.
భక్తి సమర్పణతో ఆలయ సేవకు చేయూతనిచ్చిన దాత లోకేష్ యాదవ్‌కు ఆలయ చైర్మన్ సాయి కొట్టే ప్రసాద్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# ఈవీఎం గొడుములు తనిఖీ

**నంద్యాల పెన్ పవర్ ప్రతినిధి సెప్టెంబర్ 19**
త్రైమాసిక తనిఖీలో భాగంగా నంద్యాల టెక్కే మార్కెట్ యార్డులో ఈవీఎంలను భద్రపరిచిన గోడములను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి శనివారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు.
ఈ సందర్భంగా గోడముల భద్రతా ఏర్పాట్లు, సీల్‌లు, రక్షణ చర్యలను తనిఖీ చేశారు. ఎన్నికల సంఘం నిబంధనలు, మార్గదర్శకాల ప్రకారం ఈవీఎంల భద్రతా చర్యలు అమలవుతున్న తీరును పరిశీలించి, ఎలాంటి లోపాలకు తావులేకుండా అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు.
కార్యక్రమంలో డీఆర్వో రాము నాయక్, ఆర్డీవో విశ్వనాథ్ అర్బన్ తాసిల్దార్ శ్రీనివాసులు తోపాటు కాంగ్రెస్‌కు సయ్యద్ రియాజ్ భాష, టీడీపీకి శివరామిరెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి సాయిరాం రెడ్డి, ఆమ్ ఆద్మీ పార్టీకి ప్రదీప్, సీపీఐకి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



# అక్టోబర్ 9న నాటికి ఎస్.ఐ.ఆర్ తుది ఓటర్ జాబితా ప్రచురణకు పగడ్బందీ చర్యలు



**నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ సెప్టెంబర్ 19**
ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా పెండింగ్ క్లెయిమ్‌లు, దరఖాస్తుల పరిష్కారంతో అక్టోబర్ 9 నాటికి తుది ఓటర్ల జాబితా ప్రచురణకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిపై సమావేశం నిర్వహించారు.
జిల్లాలో దాదాపు 6 లక్షల మంది ఓటర్ల డేటా మ్యాపింగ్ పూర్తయిందని, వివిధ అంశాల్లో తేడాలకు సంబంధించి 80,283 నోటీసులు జారీ చేసి విచారణలు పూర్తి చేసినట్లు తెలిపారు. మొత్తం 12,25,937 మంది ఓటర్ల డేటాలో 11,45,665 మంది వివరాలు, అంటే సుమారు 88 శాతం తుది ప్రచురణకు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. మిగిలిన డేటాను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.
ఎన్యూమరేషన్ ఫామ్‌లలోని ఓటర్ల ఫోటోల పరిశీలన కూడా కొనసాగుతోందని, సుమారు 12 లక్షల ఫోటోల్లో 10 లక్షల ఫోటోల వెరిఫికేషన్ పూర్తయిందని కలెక్టర్ వెల్లడించారు. ఫామ్-6, ఫామ్-7, ఫామ్-8 దరఖాస్తులు, క్లెయిమ్‌లు, అభ్యంతరాలను నిబంధనల ప్రకారం త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.
సమావేశంలో డీఆర్వో రాము నాయక్‌తో పాటు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆరవ రోజు ఘనంగా వినాయక చవితి వేడుకలు
## రాజుల కండ్రిగలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు.. రూ.73 వేలకే లడ్డూ వేలం

**ఏర్పేడు, పెన్ పవర్ ,సెప్టెంబర్ 19:**
తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం మడిబాక గ్రామపంచాయతీ పరిధిలోని రాజుల కండ్రిగ గ్రామంలో నిర్వహిస్తున్న వినాయక చవితి ఉత్సవాలు ఆరవ రోజు ఘనంగా కొనసాగాయి. ఈ సందర్భంగా వినాయక స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ఉత్సవ ప్రాంగణానికి చేరుకుని గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.
నిర్వాహకులు స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో సుందరంగా అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. భక్తులు కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో ఉండాలని, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని గణనాథుడిని ప్రార్థించారు. వినాయక నామస్మరణలు, భక్తి గీతాలతో రాజుల కండ్రిగలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో ఉత్సవ ప్రాంగణం సందడిగా మారింది.
రూ. 73 వేలకే వినాయక లడ్డూ వేలం
ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన వినాయక స్వామివారి లడ్డూ వేలం పాటలో కడివెల్ల రవిరాజు రూ. 73,000లకు లడ్డూను దక్కించుకున్నారు. అదేవిధంగా వినాయకుని రూపాయి బిళ్లను పర్వతాల దిలీప్ కుమార్ వేలం పాటలో సొంతం చేసుకున్నారు.
మధ్యాహ్నం 12 గంటలకు జగదాభి ప్రసన్నకుమార్ దంపతులు స్వామివారికి లడ్డూను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జగదాభి మునికుమార్ రాజు ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. క్రీడా పోటీల్లో యువత సందడివినాయక ఉత్సవాల అనంతరం గ్రామస్థుల ఆధ్వర్యంలో వివిధ క్రీడా పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఉత్సవాలనువిజయవంతంగా నిర్వహించేందుకు గ్రామస్తులు, వినాయక యూత్ ఫోర్స్ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.



ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చెంగల్ రాజు, గుండ్రాజు మురళి రాజు, జనార్దన్ రాజు, మల్లికార్జున్ రాజు, వంశీ, భరత్, టీకాంబరం, మునిభాస్కర్, రామకృష్ణమ రాజు, చంద్రమోహన్ రాజు, యువరాజు తదితరులు పాల్గొన్నారు. రానున్న రోజుల్లో కూడా వినాయక మండపం వద్ద వివిధ ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలను మరింత ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.


# రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీల్లో శ్రీ శాంతినికేతన్ విద్యార్థుల ప్రతిభ స్వర్ణ పతకాలు కైవసం

**నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ సెప్టెంబర్ 19**
నంద్యాల క్రాంతినగర్‌లోని శ్రీ శాంతినికేతన్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులు రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించారు.
శ్రీ సత్యసాయి జిల్లా అమెచ్యూర్ బేస్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పుట్టపర్తిలోని రామలక్ష్మణ్ గ్రౌండ్‌లో సెప్టెంబర్ 11 నుంచి 14 వరకు 8వ రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలు ఘనంగా జరిగాయి. రాష్ట్రంలోని 26 జిల్లాల నుంచి 1,000 మందికి పైగా క్రీడాకారులు పాల్గొన్న ఈ పోటీల్లో నంద్యాల జిల్లా జట్టు తరఫున శ్రీ శాంతినికేతన్ పాఠశాల 10వ తరగతి విద్యార్థులు సి. అరవింద్, కె. అజయ్ ప్రాతినిధ్యం వహించారు.
ఈ టోర్నమెంట్‌లో నంద్యాల జట్టు సమష్టిగా రాణించి రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థులు అరవింద్, అజయ్ బంగారు పతకాలను సొంతం చేసుకున్నారు.
ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చైర్మన్ సుధాకర్ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు. చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించి పాఠశాలకు,



నంద్యాల జిల్లాకు మంచి పేరు తీసుకురావడం ఎంతో గర్వకారణమని ఆయన కొనియాడారు. భవిష్యత్తులో జాతీయ స్థాయిలో కూడా వీరు రాణించాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు (పీఈటీ), సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొని విజేతలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# రాష్ట్రస్థాయి క్రీడల్లో అమరావతి కళాశాల విద్యార్థి భరత్ ప్రతిభ
## అండర్16 పోటీల్లో సత్తా చాటిన క్రీడాకారుడు






**శ్రీకాళహస్తి, పెన్ పవర్, సెప్టెంబర్**
శ్రీకాళహస్తి ఎం.జి. స్ట్రీట్‌లోని అమరావతి జూనియర్ కళాశాలకు చెందిన ఎంపీసీ మొదటి సంవత్సరం విద్యార్థి కె.ఎస్. భరత్ రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచి కళాశాలకు గుర్తింపు తీసుకొచ్చాడు.
సెప్టెంబర్ 11 నుంచి 13వ తేదీ వరకు నిర్వహించిన రాష్ట్రస్థాయి అండర్16 క్రీడా పోటీల్లో భరత్ పాల్గొని తన క్రీడా ప్రతిభను చాటినట్లు కళాశాల యాజమాన్యం తెలిపింది. రాష్ట్రస్థాయి వేదికపై ఉత్సాహంతో పోటీపడి ప్రతిభ కనబరచడం అభినందనీయమని కళాశాల యాజమాన్యం పేర్కొంది.
ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ బి. రాజేష్, అధ్యాపకులు, సిబ్బంది భరత్‌ను అభినందించారు. చదువుతో పాటు క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవడం ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదల పెరుగుతాయని వారు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.
రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన భరత్‌ను అభినందిస్తూ కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు ప్రత్యేకంగా ప్రశంసలు తెలిపారు.

# విజ్ఞానగిరిలో భక్తి రంజని.. ఆధ్యాత్మిక శోభ

**శ్రీకాళహస్తి, పెన్ పవర్, సెప్టెంబర్ 19:**
విజ్ఞానగిరి కొండపై వెలసిన శ్రీ కుమారస్వామి దేవస్థానంలో శనివారం సాయంత్రం భక్తి రంజని కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ప్రారంభమైంది. సాయంత్రం 5.30 గంటలకు కొండ దిగువన ఉన్న విఘ్నేశ్వర స్వామి ఆలయం వద్ద సిద్దులయ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భాగంగా శ్రీ భక్త కన్నప్ప భక్తి రంజని బృందం ఆధ్వర్యంలో భక్తి గీతాల కార్యక్రమాన్ని ప్రారంభించారు.
ఈ సందర్భంగా భక్తి గీతాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ఆలయ పరిసరాలు భక్తిమయంగా మారాయి. కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు కోరారు.
విజ్ఞానగిరి కొండపై వెలసిన శ్రీ కుమారస్వామి దేవస్థానం చైర్మన్‌తో



పాటు ధర్మకర్తల మండలి సభ్యులందరూ సిద్దులయ్య ఆహ్వానం మేరకు కార్యక్రమానికి విచ్చేసి భక్తి రంజని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

# అంగన్వాడీ కార్యకర్త, హెల్పర్ పోస్టులకు దరఖాస్తులు స్వీకరణ" ప్రాజెక్ట్ అధికారిణి జ్యోతి కిరణ్ "

**సూళ్లూరుపేట: పెన్ పవర్, సెప్టెంబర్ 19**
సూళ్లూరుపేట ప్రాజెక్ట్ స్త్రీ- శిశు సంక్షేమ శాఖలో కాళీ ఏర్పడిన అంగన్వాడి కార్యకర్త(1) సహాయకులు(10) పోస్టులకు అర్హులైన అభ్యర్థులు ఈనెల 21 నుండి అక్టోబర్1వ తేదీలోపు వారి దరఖాస్తులను సూళ్లూరుపేట కార్యాలయంలో సమర్పించాలని ఒక ప్రకటనలో సిడిపిఓ జ్యోతి కిరణ్ తెలిపారు. తడ మండలంలోని వెంకటాద్రిపాలెం గ్రామ అంగన్వాడీ కార్యకర్తగా దరఖాస్తు చేయాలనుకున్నవారు 21-35లోపు వయస్సు తోపాటు 10వ తరగతి విద్యార్హత కలిగి, బి సి -ఏ గ్రూపు కులస్తులై ఉండాలని సూచించారు. అదేవిధంగా సహాయకులుగా సూళ్లూరుపేట మండలంలో 1) జంగాలగుంట, ఎస్సీ గ్రూప్ -3,2) జంగాలపల్లి, బి సి -ఏ 3) మన్నార పోలూరు గిరిజన కాలనీ, ఎస్టీ 4) శబరి కాలనీ, ఎస్టీ 5) కసారెడ్డిపాలెం, ఓసి, తడ మండలంలోని 1) చిన్న మాంబట్టు, బి సి -ఏ, 2) గ్రద్ద గుంట గిరిజన కాలనీ, ఎస్టి దొరవారి సత్రం మండలంలోని మానేరు అంగన్వాడి హెల్పర్ పోస్ట్ బిసి బి,, కొత్తపల్లి- ఎస్సీ, సింగనాలతూరు - ఓసి కేటగిరీల అభ్యర్థులు వివాహితులై స్థానికులై ఉన్న వారే దరఖాస్తులు చేసుకోవాలని పేర్కొన్నారు. పదవ తరగతి అర్హత అభ్యర్థులు లేనట్లయితే 8వ తరగతి చదివిన వారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలియజేశారు. ఇంటర్వ్యూకు హాజరయ్యేటప్పుడు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని తెలియపరిచారు. సకాలంలో ఆయా గ్రామాల అభ్యర్థులు నిర్ణీత గడువులోపు దరఖాస్తులను కార్యాలయంలో సమర్పించే రసీదులు పొందాలని వెల్లడించారు.


# ఘనంగా సీనియర్ పాత్రికేయుడు ప్రదీప్ జన్మదిన వేడుకలు


**నంద్యాల పెన్ పవర్ సెప్టెంబర్ 19**
నంద్యాల: సీనియర్ పాత్రికేయుడు ప్రదీప్ జన్మదిన వేడుకలను నంద్యాల జిల్లా కేంద్రంలో పాత్రికేయుల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కోర్టు సమీపంలో పాత్రికేయులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రదీప్ కేక్ కట్ చేసి సహచర పాత్రికేయులతో కలిసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు పాత్రికేయులు ప్రదీప్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.
ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. పాత్రికేయ రంగంలో మరింతగా సేవలందిస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో ముందుండాలని కోరారు. అనంతరం ప్రదీప్ మాట్లాడుతూ సహచర పాత్రికేయులు మధ్య జన్మదిన వేడుకలు



జరుపుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు సీఎం నాగేంద్ర, రఫీ, మరియదాస్, అబ్దుల్ మజీద్, నాగేశ్వర్ రెడ్డి, నరసింహ శర్మ, నాగరాజు, పెద్దన్న, మౌలాలి, మల్లేష్ నాయక్, బాలునాయక్, పవన్, రఘునాథ్ రెడ్డి, చంటి, ఇమ్రాన్, కటారి తదితరులు పాల్గొని సీనియర్ పాత్రికేయుడు ప్రదీప్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# పరిసరాల పరిశుభ్రతతోనే ప్రజారోగ్యం సాధ్యం " ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ "






**సూళ్లూరుపేట : పెన్ పవర్, సెప్టెంబర్ 19**
ప్రజలు రోగాల బారిన పడకుండా ఆరోగ్యవంతంగా ఉండాలంటే మన నివాస ప్రాంత పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ ప్రకటించారు. శనివారం రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం తలపెట్టిన " స్వర్ణాంధ్ర - స్వచ్ఛ్ ఆంధ్ర ( స్వచ్ఛ తాహి సేవ) కార్యక్రమంలో భాగంగా సులూరుపేట ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో చీపుర పట్టి చెత్తను తొలగించారు. ప్రతి వ్యక్తి ప్రభుత్వ కార్యక్రమాల్లో భాగస్వాములై స్వర్ణాంధ్ర - స్వచ్ఛ్ ఆంధ్ర లక్ష్యాలకు భాగస్వామ్యులు కావాలని వెల్లడించారు. ప్లాస్టిక్ రహిత పట్టణం, రాష్ట్రాలుగా మారాలంటే ప్రతి కుటుంబంలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్లను వాడకూడదని, వాటి వలన కలిగి కాలుష్య సమస్యలు గురించి అవగాహన కలిగించారు. సీజనల్ వ్యాధులు, పలు ఆరోగ్య సమస్యలు కట్టడి చేయడానికి పరిసరాల పరిశుభ్రత ప్రాముఖ్యమని అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చిన్నయ్య, ఏఎంసీ చైర్మన్ ఆకుతోట రమేష్, పట్టణ ప్రజలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పెన్ పవర్



# అమరావతిలో సీఎం చంద్రబాబును కలిసి వినతిపత్రం అందజేసిన సీపీఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ.

**, పెన్ పవర్, సెప్టెంబర్ 19**



ఆలూరు నియోజకవర్గం లో వర్షాభావ పరిస్థితుల్లో రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు, పశుపోషకులను ఆదుకోవాలని సీపీఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జల ఈశ్వరయ్య, సీనియర్ నాయకులు ముప్పాళ్ల నాగేశ్వరరావు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు విజ్ఞప్తి చేశారు. ఎల్‌నినో కారణంగా ఏర్పడిన కరువును అత్యవసర పరిస్థితిగా పరిగణించాలని కోరారు. పంట నష్టపోయిన రైతులు, కౌలు రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ, పంటల బీమా పరిహారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రత్యామ్నాయ పంటలు వేసే రైతులకు ఉచిత విత్తనాలు అందించాలని కోరారు. అదేవిధంగా పత్తికొండ సిఐ జయన్న విశాలాంధ్ర పాత్రికేయుడిపై దురుసుగా ప్రవర్తించి దుర్భాషలాడి పోలీస్ స్టేషన్ ఆవరణ నుండి బయటకి గెలిపించిన సంఘటన జరిగినది కావున తక్షణం ఆ సీఐపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అదేవిధంగా విలేకరుల భద్రతకు చట్ట సవరణలు చేయాలని ఆయన ముఖ్యమంత్రి వివరించారు. సమాజానికి దేశంలో జరుగుతున్న ప్రతి అభివృద్ధి కార్యక్రమాలను మరియు ఇతర విషయాలను గ్రామీణ ప్రాంతాల ప్రజలకు పట్టణ ప్రజలకు తెలియజేసే ఏకైక వార్త వాణి ఏదైనా ఉంది అంటే అది పాత్రికేయ మిత్రులని మీడియా మిత్రులకు తెలియజేస్తూ వారిని కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వం పై ఉంది మీడియా పాత్రికేయ మిత్రులకు భద్రత కల్పించాలని ఆయన ముఖ్యమంత్రి కి తెలియజేశారు. స్పందించిన ముఖ్యమంత్రి తక్షణం పాత్రికేయ మిత్రులకు ఆసరాగా ఉండే విధంగా సహాయపడతామని అదేవిధంగా రైతులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని ముఖ్యమంత్రి తెలియజేసినట్లు సిపిఐ జాతీయ కార్యదర్శి కాకా రామకృష్ణ చరవాణి ద్వారా తెలియజేశారు.

# నకిలీ ఎస్సీ సర్టిఫికెట్ల బాగోతం - కలెక్టర్ కు ఫిర్యాదు.

## విచారణకు ఆదేశించాలని కాడే పాగు అశోక్ వినతి



**, పెన్ పవర్, సెప్టెంబర్ 19**

వనపర్తి జిల్లా లో ఆత్మకూరు, అమరచింత, ఖానాపూర్ ప్రాంతాల్లో బీసీ–బి కులానికి చెందిన కురువలు నకిలీ ఎస్సీ సర్టిఫికెట్లు సృష్టించి దళితుల రిజర్వేషన్లను కొల్లగొడుతున్నారని, వారిపై విచారణ చేపట్టాలని దళిత సీనియర్ జర్నలిస్ట్ కాడే పాగు అశోక్ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈ ప్రాంతంలో మాదాసి కురువలు లేరని గతంలోనే కలెక్టర్ నివేదిక ఇచ్చారని, ఇప్పుడు అక్రమంగా సర్టిఫికెట్లు పొంది ఉద్యోగాలు, ఎంబీబీఎస్ సీట్లు పొందుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఆత్మకూరు వైభవ్ షాపు యజమాని బెన్న వెంకట సుధీర్ పిల్లలు ఇద్దరు నకిలీ పత్రాలతో ఎంబీబీఎస్ సీట్లు పొందారని ఫిర్యాదులో ఉంది. కొడుకు బి.మణికంఠ ఉస్మానియా మెడికల్ కాలేజీలో 2018–19లో సీటు పొంది ప్రస్తుతం ప్రాక్టీస్ చేస్తున్నాడు. కూతురు బెన్న రమ్య (రోల్ నెం: 4201103866, ర్యాంక్ 92328) 2020–21లో మహబూబ్ నగర్ ప్రభుత్వ వైద్య కళాశాలలో సీటు పొందింది. అలాగే రాగే దైవదీనం కూతురు రాగే సాహితి (రోల్ నెం: 4208030393) 2024–25లో మహేశ్వరం వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ లో చేరిందని పేర్కొన్నారు.

అమరచింత: ఖానాపూర్ గ్రామానికి చెందిన కోట్ల తిరుపతయ్య కుటుంబం బోగస్ సర్టిఫికెట్లతో నలుగురికి MBBS సీట్లు ఇప్పించుకుందని ఆరోపణ. తిరుపతయ్య కూతురు పుష్ప పంచాయతీ సెక్రటరీగా, కొడుకు వంశీ పంచాయతీరాజ్–ాజు గా జూరాల ప్రాజెక్టులో పనిచేస్తున్నారు. వీరి బంధువులైన హర్షిత D/o GK రాములు, ప్రవీణ్ S/o కోట్ల సతీష్, స్రవంతి D/o కుర్వ బోలెమసన్న, సాయి వర్షిత D/o GB శ్రీనివాసులు నలుగురూ మాదిగ సర్టిఫికెట్ పై MBBS సీట్లు పొందారని ఫిర్యాదులో ఉంది.

# నిర్మల్ పోలీస్‌ఉ మీ పోలీస్‌వినాయక నిమజ్జన ఏర్పాట్లపై ముందస్తు దృష్టి..

## తెల్లవారుజామున ఘాట్‌లను పరిశీలించిన ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీస్





**, పెన్ పవర్, సెప్టెంబర్ 19**

వినాయక నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా నిర్మల్ జిల్లా పోలీస్ శాఖ ముందస్తు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఈరోజు తెల్లవారుజామున జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీస్ నిమజ్జన ఘాట్‌లను సందర్శించి అక్కడి ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఘాట్‌ల వద్ద భక్తుల రాకపోకలు, బారికేడింగ్, లైటింగ్, ట్రాఫిక్ నియంత్రణ, పోలీస్ బందోబస్తు తదితర అంశాలను పరిశీలించిన ఎస్పీ, నిమజ్జన సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.

శోభాయాత్రలు సాగే మార్గాల్లో ట్రాఫిక్ సజావుగా ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని, నిమజ్జన ఘాట్‌ల వద్ద సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ ఆదేశించారు. భక్తుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీస్ తో పాటు నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్, సీఐలు కృష్ణ, సమ్మయ్య, ఎస్ఐలు, బందోబస్తు సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమం



**, పెన్ పవర్, సెప్టెంబర్ 19**

మణుగూరు:అన్నారం అంగన్వాడీ కేంద్రంలో శనివారం పోషణ మాసం కార్యక్రమాన్ని సీడీపీఓ సూపర్వైజర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా గర్భిణీలు,బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు,ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై అవగాహన కల్పించారు.అలాగే 7 నెలల నుంచి 3 సంవత్సరాల వయస్సు గల చిన్నారులకు అందించాల్సిన పౌష్టికాహారం,ఆరోగ్య పరిరక్షణపై తల్లిదండ్రులకు వివరించారు.

06 సంవత్సరాల పిల్లల ఆరోగ్య సమస్యలు,తక్కువ బరువు ఉన్న పిల్లల విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు,ఆరోగ్య సూత్రాలు మరియు ఆహారపు అలవాట్లపై అవగాహన కల్పించారు.పిల్లలకు పౌష్టికాహారం అందించడం ద్వారా వారి శారీరక,మానసిక ఎదుగుదలకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ భద్రిమ్మ,అంగన్వాడీ టీచర్ సీ.హెచ్.కళావతి,ఏఎన్ఎంలు వెంకటలక్ష్మి,జయమ్మమరియుగోవిందమ్మ,నాగేంద్రమ్మతోపాటు తల్లులు,గర్భిణీలు,బాలింతలు పాల్గొన్నారు.

# అచ్చంపేట నియోజకవర్గస్థాయి సమావేశం

**, పెన్ పవర్, సెప్టెంబర్ 19**

ఈరోజు నాగర్కర్నూల్ జిల్లా కేంద్రంలోని.ముఖ్య నాయకులకు సమావేశ నిర్మించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులు మంతటి గోపి మహబూబ్నగర్ జిల్లా ఇన్చార్జి మరియు మంగళ కుంట పెల్లి వాకాడ సువర్ణ గార్లము తమతో తెలియజేయునది ఏమనగా 29 2026 మంగళవారం రోజున ఉదయం 10 గంటలకు అచ్చంపేట నియోజకవర్గ కేంద్రంలో బహుజన ప్రజాశక్తి ఆధ్వర్యంలోసమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుంది. కావున ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నల్ల లక్ష్మణ్ బహుజన ప్రజాశక్తి రాష్ట్ర అధ్యక్షులు విచ్చేయుచున్నారు అచ్చంపేటలోని ఎనిమిది మండలాల ఇన్చార్యులు తప్పకుండా హాజరు కావాలి కావున తప్పకుండా ఈ యొక్క సమావేశానికి హాజరై జయప్రదం చేయవలసిందిగా మీ అందరికీ మేము విజ్ఞప్తి చేయుచున్నాము ఈరోజు ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు నల లక్ష్మణ్ సారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఇన్చార్జి మంతటి గోపి బహుజన ప్రజాశక్తి సీనియర్ లీడర్ ఇటికల రాణి. గుడిలి శివాని. కొల్లాపూర్ ఇన్చార్జి నల్లవల్ల రుక్మిణి. అచ్చంపేట ఇన్చార్జి వాకడ సువర్ణ. తప్ప స్వామి. తప్ప రాములు. తప్ప చిన్నయ్య. తప్ప వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

# రైతాంగ సమస్యలు పరిష్కరించకపోతే అక్టోబర్ ఆరో తేదీన విజయవాడలో నిరసన కార్యక్రమం చేపడతాం.

## భారతీయ రాష్ట్ర కిసాన్ సంఘ్ కార్యదర్శి.. పాదర్తి రాజారెడ్డి...

**సూళ్లూరుపేట, పెన్ పవర్, సెప్టెంబర్ 19**

రాష్ట్రంలో నెలకొన్న ప్రధాన రైతాంగ సమస్యలతో పాటు తిరుపతి జిల్లాలో స్థానికంగా ఉన్న రైతు సమస్యలను రాష్ట్ర ప్రభుత్వము వెంటనే చొరవ తీసుకుని పరిష్కరించుకుంటే భారతీయ కిసాన్ సంఘ్ అక్టోబర్ ఆరో తేదీన రైతాంగ సమస్యల పరిష్కారం కోసం భారీ నిరసన కార్యక్రమం చేపట్టి రైతు సమస్యలు పరిష్కరించే అంతవరకు రైతాంగానికి అండగా నిలబడుతుందని భారతీయ కిసాన్ సంగ్ రాష్ట్ర కార్యదర్శి పాదర్తి. రాజారెడ్డి పేర్కొన్నారు. శనివారం భారతీయ కిసాన్ సంఘ తిరుపతి జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కలసి విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు ఈ విజ్ఞాపన పత్రాన్ని కలెక్టర్ ద్వారా ముఖ్యమంత్రి గారికి తెలియజేయాలని వారు కోరారు ఈ విజ్ఞాపన పత్రంలో సాగునీటి కాలుష్యం మరియు పర్యావరణ సమస్య, డ్రైనేజీ, పంట కాలువల నిర్వహణ, ధాన్య సేకరణకు రైతు ఉత్పత్తి కొనుగోల కేంద్రాల ఏర్పాటు, ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకం లోపాలు సవరించుట ప్రకృతి వైపరీత్యాలు వలన నష్టపోయిన రైతులకు ఇన్పుట్ సబ్సిడీ, నష్ట పరిహారం వెంటనే ఇప్పించుట గురించి, చిన్న తరహా నీటి ప్రాజెక్టుల నిర్మాణము మరియు నిర్వహణ సమస్యల గురించి కౌల రైతుల సమస్యల పరిష్కారం గురించి రెవెన్యూ సమస్యల శాశ్వత పరిష్కారం, భూ సేకరణ చట్ట సవరణ రద్దు సమస్య, అక్రమ ఇసుక తవ్వకాల నిలిపివేత మరియు జిల్లాలో ఉన్న అనేక స్థానిక సమస్యలు ముఖ్యంగా నది పరివాహ ప్రాంతంలో ఇసుక దోపిడీ అలాగే నదుల్లో పరివాహ ప్రాంతాలలో ఉన్న కంపెనీలు రసాయనాల విడుదల చేయడం దీనిపై చర్య తీసుకున్నట్లు గురించి, జిల్లాలో ఉన్న చెరువులు అనేక ఆక్రమణలకు గురైన విషయాన్ని కలెక్టర్ గారి దృష్టికి తీసుకుని వెళ్ళడం జరిగింది అలాగే కె వి బి పురం మండలంలోని రాయలచెరువు బాధ్యతలకు నష్టపరిహారము రైతులకు జమకాన్ని విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకుని రావడం జరిగింది కలెక్టర్ స్పందిస్తూ ఈ విషయాలన్నీ పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని భారతీయ కిసాన్ సంఘ నాయకులకు హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర కార్యదర్శి రాజారెడ్డి రాష్ట్ర లీగల్ అడ్వైజర్ కొమ్మలగుంట శ్రీనివాసులు భారతీయ కిసాన్ సంగ్ తిరుపతి జిల్లా అధ్యక్షులు ఇండ్ల శశికిరణ్ తదితరులు పాల్గొన్నారు.




# పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత. ఎంపిడిఒ శివ మల్లేశ్వరప్ప.

**శిరివెళ్ల పెన్ పవర్ సెప్టెంబర్ 19**

నంద్యాల జిల్లా శిరివెళ్ల (కోటపాడు) : పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని వ్యక్తిగత శుభ్రతతో పాటు నివసించే సమీప పరిసరాలు సైతం పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపిడిఒ శివ మల్లేశ్వరప్ప డిప్యూటీ ఎంపీడీవో అశ్విన్ కుమార్ లు పేర్కొన్నారు.

మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో శనివారం నాడు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి ఎంపీడీవో శివ మల్లేశ్వరప్ప, డిప్యూటీ ఎంపీడీవో అశ్విన్ కుమార్ హాజరయ్యారు. గ్రామంలోని ప్రధాన రహదారిలో స్వర్ణాంధ్ర ర్యాలీ నిర్వహించారు. గ్రామంలో పారిశుధ్య పనులను పరిశీలించి గ్రామస్థులతో కలిసి




స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొని పలు సూచనలు సలహాలు అందజేశారు.

ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత శుభ్రత ఆరోగ్యకర ఆహ్లాద కర వాతావరణం పై అవగాహన కలిగి ఉండాలని గ్రామస్తులకు సూచించారు.

తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి పంచాయతీ సిబ్బందికి అందించాలని సూచించారు.

కార్యక్రమంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షురాలు కల్లూరి శకుంతలమ్మ శేష ఓబులరెడ్డి, పంచాయతీ కార్యదర్శి మనోహర్, సచివాలయ సిబ్బంది స్వచ్ఛ కార్మికులు, గ్రామస్థులు, తదితరులు, పాల్గొన్నారు.

# జనసేన పార్టీ పర్యవేక్షకులు వేముల అజయ్ కుమార్ జొన్నవాడ దేవస్థానం లో ప్రత్యేక పూజలు



**బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ సెప్టెంబర్ 19.**

ఆంధ్రప్రదేశ్ పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ చైర్మన్ నెల్లూరు జిల్లా జనసేన పార్టీ పర్యవేక్షకులు వేములపాటి అజయ్ కుమార్ శనివారం శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. దేవస్థాన పాలకమండలి సభ్యులు నక్కల శివ కృష్ణ అతిథులకు స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు అతిధిలు గోత్రనామములతో శ్రీ మల్లికార్జున స్వామి వారికి సహస్రనామార్చన పూజ, శ్రీ కామాక్షితాయి అమ్మవారికి ఖడ్గమాల పూజ శ్రీ లక్ష్మీ గణపతి స్వామి వారికి, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి అష్టోత్తరశతనామార్చన పూజలు నిర్వహించారు. అనంతరం అతిధులను శేషవస్త్రంతో సత్కరించి, ప్రసాదములు అందచేశారు. ఆలయ అర్చకులు వేదాశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

# యాసంగిలో ఉల్లి సాగుకు ప్రోత్సాహకాలు.

**పెన్ పవర్, సెప్టెంబర్ 19**

సమగ్ర ఉద్యాన మిషన్ పథకం కింద యాసంగిలో ఆరుతడి పంటగా ఉల్లి సాగుఎకరానికి రూ. 8,000 రాయితీ ఎల్‌నినో పరిస్థితుల్లో తక్కువ నీటితో అధిక ఆదాయానికి అవకాశంగ్రామ గ్రామాన ప్రచారం మిషన్ వైవిధ్యం ద్వారా పంట మార్పిడికి ప్రోత్సాహం మహబూబాబాద్ జిల్లాలో ఎల్‌నినో పరిస్థితులు, నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని రైతులు తక్కువ నీటితో సాగు చేయగల ఆరుతడి పంటల వైపు పంట మార్పిడి చేయాలని జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ విజ్ఞప్తి చేస్తోంది. సమగ్ర ఉద్యాన మిషన్ పథకం కింద యాసంగిలో ఉల్లి సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఎకరానికి రూ. 8,000 రాయితీ అందిస్తోందని జిల్లా ఉద్యానవన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న ఒక ప్రకటనలో తెలిపారు.

“మిషన్ వైవిధ్యం పంట మార్పిడి మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగు” అనే లక్ష్యంతో గ్రామ గ్రామాన ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తూ, రైతులకు ఉల్లి సాగుపై అవగాహన కల్పిస్తున్నారు.

రోజువారీ అవసరాలకు మన పంటలు మనమే పండించుకోవడం ద్వారా ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి ఉల్లి దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించుకోవచ్చు. ప్రస్తుతం ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి ఉల్లి దిగుమతి చేసుకోవాల్సి వస్తుండటంతో మార్కెట్లో ఉల్లి ధరలు కిలోకు సుమారు రూ. 70 నుంచి రూ. 80 వరకు ఉన్న పరిస్థితి కనిపిస్తోంది.

మహబూబాబాద్ జిల్లాలో ఉల్లి సాగుకు అనుకూలమైన నేలలు, వాతావరణ పరిస్థితులు ఉన్నందున రైతులు యాసంగిలో మేలైన ఉల్లి రకాలను ఎంపిక చేసుకుని సాగు చేపట్టాలని అధికారులు సూచిస్తున్నారు. కొద్దిపాటి నీటి వసతి ఉన్న రైతులు కూడా ఉల్లి సాగు చేపట్టి, సరైన దిగుబడి మరియు మార్కెట్ ధర లభించిన సందర్భంలో ఎకరానికి లక్ష రూపాయల వరకు ఆదాయం పొందే అవకాశం ఉంది.

జిల్లాలోని కురవి, సీరోలు, డోర్నకల్, మరిపెడ, తొర్రూరు, నెల్లికుదురు, మహబూబాబాద్, గూడూరు, కేసముద్రం తదితర మండలాల్లో ఇప్పటికే కొంతమేర ఉల్లి సాగు చేస్తున్నారు. మరింత విస్తీర్ణంలో ఉల్లి సాగును చేపట్టేలా రైతులను ప్రోత్సహించేందుకు శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

రైతులకు రాయితీ ఇలా ఉల్లి పంటను సాగు చేసిన రైతులకు, ప్రభుత్వ నిబంధనలు మరియు అర్హతలకు అనుగుణంగా ఎకరానికి రూ. 8,000 చొప్పున రాయితీ అందించబడుతుంది. రైతు యొక్క ఆధార్‌తో అనుసంధానమైన రన్నింగ్ సేవింగ్స్ బ్యాంక్ ఖాతాకు ఆధార్ ఆధారిత డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ ద్వారా రాయితీ జమ చేయబడుతుంది.

కాబట్టి కొద్దిపాటి నీటి వసతి ఉన్న రైతులు



యాసంగిలో ఉల్లి సాగును చేపట్టి, మార్కెట్ డిమాండ్‌ను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ విజ్ఞప్తి చేస్తోంది.

రైతులకు సందేశం

“నీటి తక్కువతో పండే పంటలు సాగు చేద్దాం పంట మార్పిడి చేద్దాం మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలను సాగు చేద్దాం.”

“రోజువారీ అవసరాలకు మన పంటలు మనమే పండిద్దాం దిగుమతులు తగ్గిద్దాం.”

మిషన్ వైవిధ్యం రైతు ఆర్థిక అభివృద్ధికి మార్గం.

# మరణించిన కుటుంబాలకు ఆర్థిక చేయూత

**పెన్ పవర్, సెప్టెంబర్ 19**

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మరియు టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి ఆదేశానుసారం బాధిత కుటుంబాలని పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన తొర్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

హరిపిరాల గ్రామానికి చెందిన పులిగుజ్జ వెంకన్న ఇటీవల మృతి చందగా శనివారం తొర్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మడిపల్లి గ్రామ మాజీ ఎంపిటిసి జక్కన్న మహబూబ్ రెడ్డి మరియు జక్కా ఇంద్రసేనా రెడ్డి వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి బాధితుని కుటుంబానికి ఆర్థిక సహాయం 3000 వేల నగదు మరియు 25 కేజీల బియ్యాన్ని అందించారు..

మరియు అదే గ్రామానికి చెందిన పనికెర అమృత మృతిచెందగా వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు 3000 రూపాయల ఆర్థిక సహాయం మరియు 25 కేజీల





బియ్యం అందించారు.

అనంతరం పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మరియు టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి సహకారంతో అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బొమ్మనబోయిన వెంకన్న, చెవిటి సుధాకర్,వెన్నం సోమిరెడ్డి, బోలగాని శ్రీనివాస్, వల్లంల వెంకటేశ్వర్లు,తోట అశోక్, జక్క రామ్ రెడ్డి ,మహంకాళి సంపత్,యర్రం రాజు యాదవ్, మందపురి శ్రీధర్, పులుగుజ్జ వెంకన్న, దాసరి రవి, పులుగుజ్జ రామ్మూర్తి,గద్దల పరుశురాం, దాసరి సాగర్, బొజ్జ వెంకటేశ్వర్లు,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు మహిళలు, యువకులు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# కరువు ప్రాంతాల్లో జగన్ టూర్

**విజయవాడ, సెప్టెంబర్ 19, పెన్ పవర్:**
ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మరో అంశాన్ని ప్రధానంగా తీసుకుని ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు సిద్ధమవుతోంది. ఇప్పటివరకు మెగా డీఎస్సీ అంశంపై ఎక్కువగా దృష్టి పెట్టిన పార్టీ.. ప్రస్తుతం రైతుల సమస్యలు, వర్షాభావ పరిస్థితులను కూడా ఉద్యమ కార్యాచరణలోకి తీసుకురావాలని నిర్ణయించినట్లు వెల్లడించింది. పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పార్టీ ప్రధాన కార్యదర్శులు, రీజనల్ కోఆర్డినేటర్లు, జిల్లా అధ్యక్షులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సమావేశంలో రాష్ట్రంలోని వర్షపాతం, సాగు పరిస్థితులు, నీటి కొరత, రైతుల ఇబ్బందులపై జిల్లా వారీగా వివరాలను అడిగి తెలుసుకున్నట్లు వైఎస్సార్సీపీ తెలిపింది. పార్టీ విడుదల చేసిన వివరాల ప్రకారం.. ఖరీఫ్ సీజన్ ప్రారంభం నుంచి సెప్టెంబర్ 16 వరకు రాష్ట్రంలో 51 శాతానికి పైగా వర్షపాతం లోటు నమోదైందని జగన్ పేర్కొన్నారు. మొత్తం 688 మండలాల్లో 628 మండలాలు వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొంటున్నాయని, వాటిలో 332 మండలాల్లో పరిస్థితి తీవ్రంగా ఉందని ఆయన తెలిపారు.సాగు విస్తీర్ణం తగ్గడంపైనా సమావేశంలో చర్చ జరిగింది. సాధారణంగా ఖరీఫ్‌లో 76 లక్షల ఎకరాల్లో సాగు జరగాల్సి ఉండగా, ఈసారి 56.4 లక్షల ఎకరాల్లో మాత్రమే పంటలు వేసినట్లు జగన్ పేర్కొన్నారు. దాదాపు 20 లక్షల ఎకరాలు సాగుకు దూరంగా ఉన్నాయని చెప్పారు. పంటలు వేసిన రైతులు కూడా వర్షాభావ పరిస్థితుల కారణంగా ఎకరాకు రూ.15 వేల నుంచి రూ.30 వేల వరకు నష్టపోయారని ఆయన వెల్లడించారు. ఈ గణాంకాలు వైఎస్సార్సీపీ వర్గాలు వెల్లడించినవే.వర్షాభావానికి సంబంధించి ప్రభుత్వం తగిన సమయంలో చర్యలు తీసుకోలేదని జగన్ ఆరోపించారు. ఫిబ్రవరిలోనే ఎల్‌నినో ప్రభావంపై హెచ్చరికలు వచ్చినప్పటికీ ముందస్తు చర్యలు తీసుకోలేదని ఆయన విమర్శించారు. ఈ నేపథ్యంలోనే "ఎల్లో నినో" అంటూ కూటమి ప్రభుత్వంపై రాజకీయ విమర్శ చేశారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి నుంచే ఎల్‌నినో పరిస్థితులను ఎదుర్కొనే ప్రణాళికలు ప్రారంభించిందని మరో నివేదిక పేర్కొంటోంది.రైతులకు పంట నష్టం, సాగు చేయలేని భూములకు పరిహారం, ఇన్‌పుట్ సబ్సిడీ, పంటల బీమా వంటి అంశాలపై జగన్ పలు డిమాండ్లు చేశారు. కరువు ప్రభావిత మండలాలను ప్రకటించడం, రైతు రుణాల పునర్వ్యవస్థీకరణ,



పంటల బీమాను పునరుద్ధరించడం వంటి చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే వైఎస్సార్సీపీ నేతలు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతుల సమస్యలను తెలుసుకుని జిల్లా వారీగా డిమాండ్లను ప్రభుత్వానికి అందించాలని సూచించారు.కరువు ప్రభావిత ప్రాంతాల్లో పార్టీ కార్యక్రమాలను విస్తరించే అంశంపైనా సమావేశంలో దిశానిర్దేశం చేసినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. మండలం, నియోజకవర్గం, జిల్లా స్థాయిలో రైతులతో కలిసి కార్యక్రమాలు నిర్వహించేలా కార్యాచరణ రూపొందించాలని జగన్ సూచించారు. రాష్ట్రంలో 51 శాతానికి పైగా వర్షపాతం లోటు నమోదైందని, మొత్తం 688 మండలాల్లో 628 మండలాలు తీవ్ర వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొంటున్నాయని ఈ సందర్భంగా తెలిపారు. ఎల్‌నినో ప్రభావం ఉంటుందని ముందే తెలిసినా కూటమి ప్రభుత్వం నివారణ చర్యలు చేపట్టడంలో పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు.ఖరీఫ్‌లో సాధారణంగా 76 లక్షల ఎకరాల్లో సాగు జరగాల్సి ఉండగా కేవలం 56.4 లక్షల ఎకరాలకే పరిమితమైందని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. విత్తనం వేయలేకపోయిన రైతులకు ఎకరాకు రూ.15,000, పంట దెబ్బతిన్న రైతులకు ఎకరాకు రూ.25,000 చొప్పున ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. వీటితో పాటు ఉచిత పంటల బీమాను పునరుద్ధరించి పాత బకాయిలైన రూ.3,000 కోట్లను విడుదల చేయాలన్నారు. ఒక్కో రైతుకు అన్నదాత సుఖీభవ కింద పెండింగ్‌లో ఉన్న రూ.41,000 చెల్లించాలని సూచించారు. ఇన్‌పుట్ సబ్సిడీ కింద రూ.6,000 కోట్లు అందించాలన్నారు. రాయలసీమ ప్రాజెక్టులకు నీటిని తరలించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని

ఆరోపించారు.సాగునీటి రంగంలో ప్రభుత్వం అవలంబిస్తున్న తీరును తప్పుబడుతూ, పోలవరం నిల్వ సామర్థ్యంపై రాజీపడుతూ ఉనికి కోసం లిఫ్ట్ ప్రాజెక్టులతో డ్రామాలు ఆడుతున్నారని జగన్ విమర్శించారు. కరవు బారిన పడిన గ్రామీణ ప్రాంత ప్రజల కోసం అదనంగా 150 రోజుల ఉపాధి హామీ పనులు కల్పించాలని, తాగునీటి ఎద్దడి నివారణకు ఉచిత ట్యాంకర్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారుతాను కూడా పరిస్థితిని బట్టి కరువు ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తానని తెలిపారు. దీంతో రాబోయే రోజుల్లో రైతుల సమస్యలు వైఎస్సార్సీపీ రాజకీయ కార్యక్రమాల్లో ప్రధాన అంశంగా మారే అవకాశం ఉంది.

# సర్కార్ కు తలనొప్పిగా మారిన వివేకా కేసు

**కడప, సెప్టెంబర్ 19, పెన్ పవర్:**
వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో చాలాకాలంగా చర్చనీయాంశంగా కొనసాగుతోంది. కేసు దర్యాప్తు, న్యాయపరమైన పరిణామాలు, కుటుంబ సభ్యుల మధ్య ఉన్న విభేదాలు రాజకీయ చర్చలకు కూడా కారణమవుతున్నాయి. ఈ నేపథ్యంలో వివేకా కుమార్తె వైఎస్ సునీత చేస్తున్న ప్రయత్నాలు మరోసారి రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి.తన తండ్రి హత్య కేసులో పూర్తిస్థాయి న్యాయం జరగలేదని సునీత చెబుతున్నారు. 2026 మార్చిలో ఆమె సీబీఐ దర్యాప్తుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. దర్యాప్తు అన్ని కోణాల్లో జరగలేదని, కేసులో మరింత సమగ్ర విచారణ అవసరమని ఆమె పేర్కొన్నారు. తన తండ్రి హత్యకు సంబంధించిన వాస్తవాలు పూర్తిగా బయటకు రావాలంటే మరికొందరిని కూడా ప్రశ్నించాల్సిన అవసరం ఉందని ఆమె అభిప్రాయపడ్డారు.ఈ కేసులో సునీత గతంలో కూడా న్యాయపోరాటం కొనసాగించారు. నిందితులకు లభించిన బెయిల్‌ను సవాల్ చేయడంతో పాటు, మరింత దర్యాప్తు చేయాలని కోరుతూ ఆమె సుప్రీంకోర్టు ను ఆశ్రయించారు. అయితే 2026 మార్చిలో సుప్రీంకోర్టు ఆమె దాఖలు చేసిన సంబంధిత పిటిషన్లను కొట్టివేసింది. దీంతో కేసు తదుపరి న్యాయ ప్రక్రియపై దృష్టి నెలకొంది.మరోవైపు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి సునీత ఆరోపణలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. కేసు దర్యాప్తును



రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తున్నారనే అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు. సునీత చర్యలు రాజకీయంగా కొందరికి ఉపయోగపడుతున్నాయని ఆయన ఆరోపించారు. అయితే ఇవి అవినాష్ రెడ్డి చేసిన ఆరోపణలేనని, వాటిని తుది వాస్తవాలుగా పరిగణించలేమని గుర్తించాలి.ఈ పరిణామాల మధ్య ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఈ వ్యవహారాన్ని ఎలా ఎదుర్కొంటుందన్న చర్చ కూడా రాజకీయ వర్గాల్లో కనిపిస్తోంది. వివేకా కుమార్తె న్యాయం కోసం చేస్తున్న న్యాయపోరాటాన్ని రాజకీయ అంశంగా మార్చకుండా, కేసు కోర్టు పరిధిలోనే కొనసాగేందుకు ప్రాధాన్యం ఇవ్వాలా అనే ప్రశ్న కూడా ముందుకు వస్తోంది. అదే సమయంలో సునీతకు సంబంధించిన రాజకీయ సంబంధాలు, ఆమె చేసిన వ్యాఖ్యలను వివిధ పార్టీలు తమకు అనుకూలంగా విశ్లేషించుకోవడం కూడా జరుగుతోంది.ఈ కేసు ఇప్పటికే అనేక దర్యాప్తు దశలను దాటింది. 2026లో కూడా దీనిపై రాజకీయ, న్యాయపరమైన చర్చ కొనసాగుతోంది. అంతేకాకుండా ఆగస్టు 2026లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వివేకానందరెడ్డి హత్య కేసుతో సంబంధం ఉన్న మనీలాండరింగ్ దర్యాప్తులో కడప, హైదరాబాద్ ప్రాంతాల్లో కొన్ని చోట్ల సోదాలు నిర్వహించినట్లు వార్తలు వచ్చాయి. అందువల్ల ఈ వ్యవహారంలో రాజకీయ వ్యాఖ్యలకు మించి కోర్టు ప్రక్రియ, దర్యాప్తు సంస్థల చర్యలు, అధికారిక రికార్డులు కీలకంగా మారనున్నాయి. వివేకా కుటుంబానికి న్యాయం జరిగిందనే భావన కలగాలంటే కేసులోని అంశాలు న్యాయపరమైన ప్రక్రియ ద్వారా స్పష్టతకు రావాల్సి ఉంటుంది.

# మండుతున్న కూరగాయల ధరలు



**విజయవాడ, సెప్టెంబర్ 19, పెన్ పవర్:**
సామాన్యులపై నిత్యావసర సరుకుల భారం పడుతోంది. ఇప్పటికే షుగర్ ధరలు పెరగ్గా.. ఇప్పుడు కూరగాయల ధరలు కూడా పెరుగుతున్నాయి. గత కొద్ది రోజులుగా ఉల్లిపాయల ధరలు ఘాటెక్కిస్తున్నాయి. ధరలు ఒక్కసారిగా కొండెక్కాయి. కొద్ది రోజుల క్రితం కిలో ఉల్లి రూ.20కే లభించగా.. ఇప్పుడు ఏకంగా రూ.60కి చేరుకుంది. కొద్ది రోజుల వ్యవధిలోనే రూ.40 పెరగడం సామాన్యులకు భారమనే చెప్పవచ్చు. ఎల్‌నీవో ప్రభావంతో పంట ఉత్పత్తి లేకపోవడం, తెగుళ్లు, ఇతర కారణాల వల్ల డిమాండ్‌కు తగ్గట్లు సరఫరా లేకపోవడంతో ధరలు పెరిగినట్లు వ్యాపారులు చెబుతున్నారు. ధరలు ఇలాగే కొనసాగే అవకాశముందని, రానున్న రోజుల్లో పెరిగే అవకాశముందని అంచనాలు వేస్తున్నారు. కిలో ఉల్లి రూ.100కి చేరుకున్నా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని చెబుతున్నారు. గతంలో పలుమార్లు ఉల్లి సెంచరీ కొట్టింది. ఇప్పుడు కూడా అదే తరహాలో పరిస్థితులు రానున్నాయని అంటున్నారు. దీంతో సామాన్యులు ఉల్లిని చూస్తే బెంబేలెత్తిపోతున్నారు.హైదరాబాద్‌లోని రైతు బజార్లలో ఉల్లిపాయల ధరలు పెరిగాయి. నగరంలోని రైతు బజార్లలో కిలో ఉల్లి రూ.54 పలుకుతోంది. ఇక కిలో టమాట రూ.17. వంగ రూ.28, బెండకాయ రూ.35, పచ్చిమిర్చి రూ.40, క్యాలీఫ్లవర్ రూ.21, క్యాబేజీ రూ.15, క్యారెట్ రూ.50, దొండకాయ రూ.35, ఆలు రూ.17, సొరకాయ రూ.9, పొట్లకాయ రూ.15, బీన్స్ రూ.60, గోరుచిక్కుడు రూ.28, చిక్కుడుకాయ రూ.40, దోసకాయ రూ.28, బీరకాయ రూ.32, కాకరకాయ రూ.32, చామగడ్డ రూ.28, కీరదోస రూ.40, క్యాప్సికం రూ.41, బీట్ రూట్ రూ.35, కందగడ్డ రూ.35, చిలగడదుంప రూ.35, మామిడి రూ.45, మునగ రూ.45 పలుకుతోంది.విజయవాడలో కిలో ఉల్లి రూ. 55కు లభిస్తున్నాయి. ఇక వంకాయలు రూ.22, టమాటా రూ.26, బెండకాయ రూ.18, పచ్చిమిర్చి రూ.30, కాకర రూ.32, బీర రూ.30, క్యాలీఫ్లవర్ రూ.35, క్యాబేజీ రూ.24, క్యారెట్ రూ.48, దొండకాయ రూ.24, బంగాళదుంప రూ.24, గోరుచిక్కుళ్లు రూ.28, దోస రూ.22, పొట్లకాయ రూ.13, చామదుంప రూ.34 పలుకుతున్నాయి.అయితే రైతు బజార్లలో ధరలు ఇలా ఉండగా.. రిటైల్ మారట?ట్లలో కిలో ఉల్లి రూ.70కి విక్రయిస్తున్నారు. పంట దిగుబడి తగ్గడం, మార్కెట్లో సరఫరా లేకపోవడంతో ఉల్లి ధరలు పెరుగుతున్నట్లు చెబుతున్నారు. జులైలో రోడ్ల పక్కన ట్రాలీ ఆటోల్లో రూ.100కు 4 కిలోల ఉల్లి ఇవ్వగా.. ఇప్పుడు ట్రాలీ వాహనాల్లో కూడా రూ.200కి 3 కిలోల చొప్పున అందిస్తున్నారు. అయితే ఏపీ ప్రభుత్వం సామాన్యులకు ఉల్లి ధరల నుంచి ఉపశమనం కలిగించే ప్రయత్నం చేస్తోంది. అందులో భాగంగా రైతు బజార్లలో రూ.35కే కిలో చొప్పును అందిస్తోంది. అటు కేంద్రం కూడా రంగంలోకి దిగింది. ధరల స్థిరీకరణ నిధి ద్వారా 1 లక్షా 21 వేల టన్నుల బఫర్ స్టాక్ అందుబాటులోకి తెచ్చింది. మరోవైపు వ్యాపారులు కృత్రిమ కొరతను సృష్టించి డబ్బులు సొమ్ము చేసుకుంటున్నారు. హైదరాబాద్‌లోని మలక్ పేట్ మార్కట్లో క్వింటా ఉల్లి రూ.5500 పలుకుతోంది. అటు దేశవ్యాప్తంగా కూడా ధరలు పెరిగాయి

## ఆర్థిక రాజధానిగా విశాఖ

**విశాఖపట్టణం, సెప్టెంబర్ 19, పెన్ పవర్:** విశాఖపట్నం భవిష్యత్‌లో మరింత వేగంగా విస్తరించే అవకాశాలున్న నగరంగా మారుతోంది. ఐటీ రంగం, డేటా సెంటర్లు (, పరిశ్రమలు, పర్యాటకం, వాణిజ్య కార్యకలాపాలు పెరుగుతున్న కొద్దీ నగరానికి వచ్చే ప్రజల సంఖ్య కూడా పెరిగే అవకాశం ఉంది. మిట్టల్ స్టీల్ ప్లాంట్ వంటి భారీ పారిశ్రామిక ప్రాజెక్టులు అందుబాటులోకి వస్తే ఉపాధి అవకాశాలు పెరిగి ఇతర ప్రాంతాల నుంచి కూడా ప్రజలు నగరానికి వచ్చే పరిస్థితి ఏర్పడవచ్చు. దీంతో రాబోయే సంవత్సరాల్లో విశాఖ జనాభా గణనీయంగా పెరిగే అవకాశం ఉందనే అంచనాలు వినిపిస్తున్నాయి.జనాభా పెరుగుదలతో పాటు నగర మౌలిక సదుపాయాలను కూడా అదే స్థాయిలో అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంటుంది. ముఖ్యంగా రవాణా, విద్యుత్, తాగునీరు, పారిశ్రామిక అవసరాలకు సరిపడా నీటి లభ్యత వంటి అంశాలు కీలకంగా మారనున్నాయి. ప్రస్తుతం ఉన్న నీటి వనరులతో భవిష్యత్ అవసరాలను తీర్చడం కష్టమయ్యే అవకాశం ఉన్నందున ముందుగానే దీర్ఘకాలిక ప్రణాళిక రూపొందించాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు.ఈ విషయంలో సింగపూర్ ) అనుసరిస్తున్న నీటి నిర్వహణ విధానాలను ఉదాహరణగా తీసుకోవచ్చనే అభిప్రాయం ఉంది. సహజ నీటి వనరులు పరిమితంగా ఉన్న సింగపూర్.. వర్షపు నీటిని సేకరించడం, ఉపయోగించిన నీటిని శుద్ధి చేసి మళ్లీ వినియోగించడం, సముద్రపు నీటిని డీశాలినేషన్ చేయడం వంటి పద్ధతులను విస్తృతంగా ఉపయోగిస్తోంది. ముఖ్యంగా నీటి పునర్వినియోగం సముద్రపు నీటిని తాగునీటిగా మార్చే సాంకేతికత ద్వారా అక్కడ నీటి అవసరాల్లో గణనీయమైన భాగాన్ని సమకూర్చుకుంటున్నారు. ఈ విధానం విశాఖకు కూడా ఉపయోగపడే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.విశాఖ చుట్టుపక్కల ఉన్న రిజర్వాయర్లు కూడా నగర నీటి అవసరాలకు ముఖ్యమైన వనరులే. వాటిలో పూడిక తొలగించడం, సామర్థ్యాన్ని పెంచడం, ఆధునిక నిర్వహణ పద్ధతులు అమలు చేయడం ద్వారా నిల్వ సామర్థ్యాన్ని మెరుగుపరచవచ్చని సూచిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న వనరులను సమర్థంగా ఉపయోగించుకోవడంతో పాటు కొత్త నీటి వనరులపై కూడా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందిపోలవరం ప్రాజెక్టు ద్వారా గోదావరిజలాలను విశాఖకు తీసుకురావడం కూడా భవిష్యత్ నీటి అవసరాలకు ఉపయోగపడే అంశంగా భావిస్తున్నారు. ఈ నీటిని నిల్వ చేసేందుకు నగరం చుట్టూ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనలు ఉన్నాయి. అదే సమయంలో సముద్రం అందుబాటులో ఉన్నందున పెద్ద స్థాయిలో డీశాలినేషన్ ప్లాంట్లు ఏర్పాటు చేసే అవకాశాన్ని కూడా పరిశీలించవచ్చు.తాగునీరు, పరిశ్రమలు, భవిష్యత్ జనాభా అవసరాలను ఒకే ప్రణాళికలోకి తీసుకువచ్చి సమగ్ర వాటర్ గ్రిడ్ ఏర్పాటు చేస్తే నీటి సరఫరాను మరింత సమర్థంగా నిర్వహించవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. వర్షపు నీటి సంరక్షణ, రీసైక్లింగ్, రిజర్వాయర్ల ఆధునీకరణ, గోదావరి జలాల వినియోగం, డీశాలినేషన్ వంటి మార్గాలను కలిపి ముందుకు తీసుకెళ్లగలిగితే విశాఖ భవిష్యత్ నీటి అవసరాలకు ముందుగానే సిద్ధమయ్యే అవకాశం ఉంటుంది.

## దుగరాజపట్నంలో అత్యాధునిక గ్రీన్‌ఫీల్డ్ షిప్‌యార్డ్

**ఒంగోలు, సెప్టెంబర్ 19, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ముఖచిత్రాన్ని సమూలంగా మార్చే దిశగా మరో భారీ ప్రాజెక్టు రాష్ట్రానికి రాబోతోంది. తిరుపతి జిల్లా పరిధిలోని దుగరాజపట్నంలో అత్యాధునిక గ్రీన్‌ఫీల్డ్ షిప్‌యార్డ్ ఏర్పాటుకు కేంద్ర రక్షణ రంగ దిగ్గజ సంస్థ మజగావ్ డాక్ షిప్‌బిల్డర్స్ లిమిటెడ్ సిద్ధమైంది. రాబోయే 5 నుంచి 7 ఏళ్ల కాలపరిమితిలో దాదాపు 15,000 కోట్ల భారీ పెట్టుబడితో ఈ ప్రాజెక్టును అభివృద్ధి చేయనున్నారు. సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న దుగరాజపట్నం పోర్టు కల ఎట్టకేలకు భారీ నౌకా నిర్మాణ కేంద్రంగా సాకారం కానుండటం రాష్ట్ర పారిశ్రామిక రంగానికి పెద్ద ముందడుగుగా మారింది.ఈ భారీ ప్రాజెక్టు ఏర్పాటు ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో ఏకంగా 45,000 మంది నిరుద్యోగ యువతకు ప్రత్యక్షంగా, పరోక్షంగా భారీగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ముఖ్యంగా ఇంజనీరింగ్, మెరైన్ టెక్నాలజీ, వెల్డింగ్, లాజిస్టిక్స్ వంటి రంగాల్లో నైపుణ్యం కలిగిన స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు దక్కనున్నాయి. అంతేకాకుండా షిప్‌యార్డ్ అనుబంధంగా వందలాది ఎంఎస్‌ఎంఈ యూనిట్లు, అనుబంధ విడిభాగాల పరిశ్రమలు కూడా ఈ ప్రాంతంలో కొలువుదీరనుండటంతో రాయలసీమ ముఖద్వారమైన తిరుపతి, నెల్లూరు జిల్లాల రూపురేఖలు మారనున్నాయి.మజగావ్ డాక్‌ను రాష్ట్రానికి ఆకర్షించడంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన వ్యూహాత్మక చర్యలు సత్ఫలితాలనిచ్చాయి. రక్షణ నౌకలు, జలాంతర్గాముల నిర్మాణంలో అంతర్జాతీయ గుర్తింపు పొందిన మజగావ్ డాక్.. పెద్ద ఎత్తున కమర్షియల్ షిప్‌బిల్డింగ్ రంగంలోకి అడుగుపెట్టేందుకు దుగరాజపట్నం భౌగోళిక పరిస్థితులు, తీరప్రాంతం అత్యంత అనుకూలమైనవని గుర్తించింది. ఏపీ మౌలిక సదుపాయాల కల్పనా సంస్థ జరిపిన సంప్రదింపులు కొలిక్కి రావడంతో, ఈ నెల 20న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో రూ.15,000 కోట్ల పెట్టుబడి అవగాహన ఒప్పందం పై సంతకాలు చేసేందుకు రంగం సిద్ధమైంది.దేశంలోనే అతిపెద్ద రెండో తీరప్రాంతం కలిగిన ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ స్థాయి మారిటైమ్ హబ్‌గా తీర్చిదిద్దాలన్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యానికి ఈ ప్రాజెక్టు వెన్నెముకగా నిలవనుంది. కేంద్ర ప్రభుత్వ మారిటైమ్ అమృత్ కాల్ విజన్ -- 2047 లక్ష్యాలకు అనుగుణంగా భారీ వాణిజ్య నౌకలను దేశీయంగానే నిర్మించే బృహత్తర ప్రణాళికలో దుగరాజపట్నం షిప్‌యార్డ్ అత్యంత కీలక పాత్ర పోషించనుంది.

## క్యూవీఎస్ఈ ఫేక్ యాప్లో పెట్టుబడుల పేరుతో రూ.13.25 లక్షల మోసం

- కేసు నమోదు
- అధిక లాభాల ఆశ చూపే ఫేక్ ఇన్వెస్ట్మెంట్ యాప్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి: ఇన్స్పెక్టర్ కమలాకర్

**జడ్చర్ల: పెన్ పవర్:** జడ్చర్ల పట్టణానికి చెందిన పలువురు వ్యక్తులు "క్యూవీఎస్ఈ" అనే యాప్లో పెట్టుబడులు పెడితే డాలర్ల రూపంలో అధిక లాభాలు వస్తాయని నమ్మి మొత్తం సుమారు రూ.13.25 లక్షలు పెట్టుబడిగా పెట్టి మోసపోయిన ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు జడ్చర్ల పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కమలాకర్ తెలిపారు.ఫిర్యాదు వివరాల ప్రకారం.. ఒక వ్యక్తి క్యూవీఎస్ఈ యాప్లో తాను పెట్టుబడి పెట్టి లాభాలు పొందుతున్నట్లు చూపిస్తూ పలువురిని నమ్మించినట్లు తెలిపారు. అతను పంపిన లింక్ ద్వారా బాధితులు యాప్ను ఇన్స్టాల్ చేసుకుని మొదట కొంత మొత్తాన్ని ఫోన్పే ద్వారా చెల్లించారు. అనంతరం యాప్లో తమ పెట్టుబడి డాలర్ల రూపంలో పెరుగుతున్నట్లు కనిపించడంతో దానిని నిజమైన లాభంగా భావించి మరింత డబ్బును పెట్టుబడిగా పెట్టారు.ఈ క్రమంలో సొంత డబ్బులతో పాటు కుటుంబ సభ్యులు, బంధువులు, పరిచయస్తుల నుంచి సేకరించిన మొత్తాలను ఫోన్పే, నగదు రూపంలో చెల్లించి మొత్తం రూ.13,25,000/- వరకు పెట్టుబడి పెట్టినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.అయితే యాప్లో డబ్బు పెరుగుతున్నట్లు కనిపించినప్పటికీ, ఆ మొత్తాన్ని విత్డ్రా చేసుకునే అవకాశం లేకపోవడంతో అనుమానం వ్యక్తం చేశారు. సంబంధిత వ్యక్తిని సంప్రదించగా మరికొంత సమయం వేచి ఉండాలని చెప్పినట్లు తెలిపారు. దీంతో తాము మోసపోయినట్లు గుర్తించి పోలీసులను ఆశ్రయించారు. ఫిర్యాదు మేరకు 18-09-2026న జడ్చర్ల పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఇన్స్పెక్టర్ కమలాకర్ తెలిపారు.

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**
ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ కమలాకర్ మాట్లాడుతూ.. తక్కువ సమయంలో అధిక లాభాలు, డాలర్ల రూపంలో భారీ రాబడులు వస్తాయని చెప్పే ఫేక్ ఇన్వెస్ట్మెంట్ యాప్లు, ఆన్లైన్ స్కీమ్లను నమ్మవద్దని సూచించారు. యాప్లో పెట్టుబడి మొత్తం లేదా లాభం పెరుగుతున్నట్లు కనిపించడం మాత్రమే అది నిజమైన పెట్టుబడి అని నిర్ధారించడానికి ఆధారం కాదని తెలిపారు.
పెట్టుబడి పెట్టే ముందు సంబంధిత సంస్థ, యాప్ చట్టబద్ధత, విశ్వసనీయతను పూర్తిగా పరిశీలించాలని, తెలియని లింకులపై క్లిక్ చేయవద్దని, అనుమానాస్పద యాప్లను ఇన్స్టాల్ చేయవద్దని సూచించారు. , బ్యాంక్ ఖాతా వివరాలు, పాస్వర్డ్లు ఎవరికీ వెల్లడించవద్దని హెచ్చరించారు.

# ఆసియా గేమ్స్‌లో నఖ్వీ చేతుల మీదుగా మెడల్స్: బీసీసీఐ ఏమందంటే!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆసియా గేమ్స్ 2026 ప్రారంభానికి ముందే భారత్, పాకిస్థాన్ క్రికెట్ బోర్డుల మధ్య మళ్లీ తీవ్ర ఉద్రిక్తత స్టార్ట్ అయింది. ఆసియా కప్‌లో పీసీబీ ఛైర్మన్, ఏసీసీ అధ్యక్షుడైన మొహ్సిన్ నఖ్వీ చేతుల మీదుగా ట్రోఫీని తీసుకునేందుకు టీమిండియా నిరాకరించిన సంగతి తెలిసిందే. కానీ జపాన్‌లోని ఐచి-నాగోయా వేదికగా జరగనున్న ఆసియా గేమ్స్‌లో భారత పురుషుల, మహిళల జట్లు విజేతలుగా నిలిస్తే, అతడి చేతుల మీదుగానే గోల్డ్ మెడల్స్ తీసుకోవాల్సి రావచ్చుననే వార్త ఇప్పుడు క్రీడా ప్రపంచంలో తీవ్ర సంచలనం రేపుతోంది.

**నో చెబితే యాక్షన్: ఓసీఏ రూల్స్‌తో ఇరకాటంలో భారత్**

ఈ అంశంపై ఒలింపిక్ కౌన్సిల్ ఆఫ్ ఆసియా (ాజూా) నిబంధనలు బీసీసీఐని ఇరకాటంలో పెట్టేలా ఉన్నాయి. ఆర్టికల్ 66 ప్రకారం విక్టరీ సెరెమనీలో మెడల్స్ ప్రెసెంట్ చేసే అధికారం ఓసీఎ అధ్యక్షుడికి ఉంటుంది. ఒకవేళ ఆయన పాకిస్థాన్ అంతర్గత వ్యవహారాల మంత్రి, పీసీబీ చీఫ్ అయిన మొహ్సిన్ నఖ్వీకి ఆ బాధ్యత అప్పగిస్తే, భారత అథ్లెట్లు కచ్చితంగా అతడి చేతుల మీదుగానే మెడల్స్ స్వీకరించాల్సి ఉంటుంది. ాజూా నిబంధనల ప్రకారం రాజకీయ లేదా ఇతర కారణాలతో విజేతల వేదికపై మెడల్స్ తీసుకోవడానికి నిరాకరిస్తే దాన్ని ఆసియా గేమ్స్‌ను అవమానించినట్లుగా పరిగణించి, భారత జట్టుపై క్రమశిక్షణా చర్యలు (ణఱంఎఱజూశ్రీఱఅఖతీఎ ాషాఱశీఅ) తీసుకునే అవకాశం ఉందని జోరుగా ప్రచారం జరుగుతోంది.

**ఆసియా కప్‌లో బీసీసీఐ బిగ్ షాక్:**

ఇటీవలే ముగిసిన మహిళల ఆసియా కప్‌లో విజేతగా నిలిచిన భారత మహిళల జట్టు.. ఏసీసీ అధ్యక్షుడి హోదాలో ఉన్న మొహ్సిన్ నఖ్వీ నుంచి ట్రోఫీని తీసుకోవడానికి నిరాకరించింది. అంతకుముందు పురుషుల ఆసియా కప్‌లోనూ భారత జట్టు నఖ్వీ నుంచి మెడల్స్ అందుకోవడానికి సున్నితంగా నో చెప్పేసింది. పాకిస్థాన్ ప్రభుత్వంతో ఉన్న ద్వైపాక్షిక ఉద్రిక్తతలతో బీసీసీఐ ఈ కఠిన నిర్ణయం తీసుకుంది. కానీ ఇప్పుడు ఆసియా గేమ్స్ పోడియంపై మళ్లీ అదే వివాదం రిపీట్ అవుతుందా అనే ఉత్కంఠ నెలకొంది.

**ముందు గెలవనివ్వండి.. అప్పుడు చూద్దాం: బీసీసీఐ**

ఈ వివాదంపై బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా మాట్లాడుతూ.. ప్రస్తుతం మా దృష్టంతా మ్యాచ్‌లు గెలవడంపైనే ఉంది. ముందుగా మా జట్లు ఫైనల్ చేరి పోడియం వరకు వెళ్లాలి.. ఆ క్షణంలో ఉన్న పరిస్థితులు, ప్రొటోకాల్స్‌ను బట్టి మేము తగిన నిర్ణయం తీసుకుంటాం.. ఇంకా జరగని విషయాల గురించి ముందే వ్యాఖ్యానించడం సరికాదు.. ప్లేయర్లు, బోర్డు కేవలం పసిడి పతకాలు సాధించడంపైనే ఫోకస్ పెట్టారని స్పష్టం చేశారు. డిఫెండింగ్ ఛాంపియన్లుగా బరిలోకి దిగుతున్న భారత పురుషుల, మహిళల జట్లు గోల్డ్ మెడల్స్ సాధించడం ఖాయంగా కనిపిస్తుండటంతో, విక్టరీ ప్రెజెంటేషన్ సమయానికి ఈ స్పోర్ట్స్ డ్రామా ఏ మలుపు తిరుగుతుందోనని ఉత్కంఠ నెలకొంది.

# వన్డేల్లో పంత్ ఆడటం ఇక కష్టమే.. భారత జట్టు సెలెక్షన్‌పై మాజీ క్రికెటర్ వ్యాఖ్యలు వైరల్!



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ వైట్ బాల్ కెరీర్‌పై సెలెక్టర్లు ఒక స్పష్టమైన నిర్ణయానికి వచ్చేశారని మాజీ క్రికెటర్ ఆకాష్ చోప్రా బాంబు పేల్చాడు. రాబోయే వెస్టిండీస్ వన్డే సిరీస్ నుంచి పంత్‌ను తప్పించడం, అదే సమయంలో ఇరానీ కప్ కోసం రెస్ట్ ఆఫ్ ఇండియా (=ా×) కెప్టెన్‌గా ప్రకటించడం వెనుక ఉన్న అసలు నిజాలను జియోస్టార్ (జీఱశీ్ఖుతీ) వేదికగా విశ్లేషించాడు.

**ఆడకుండానే గుడ్ బై చెప్పేశారు:**

రిషభ్ పంత్ కేసు చాలా విచిత్రమైనది.. టెస్ట్ క్రికెట్‌లో అతడు టీమిండియాకు అత్యంత కీలకమైన ఆటగాడు (వైస్ కెప్టెన్సీ పోయినప్పటికీ).. కానీ వన్డే క్రికెట్ విషయానికి వస్తే మాత్రం.. అసలు మ్యాచ్‌లు ఆడకుండానే సెలెక్టర్లు అతడికి గుడ్ బై చెప్పేశారని ఆకాశ్ చోప్రా పేర్కొన్నాడు. రెడ్ బాల్ క్రికెట్‌లో పంత్ సేవలను వాడుకోవాలని భావిస్తున్న సెలెక్షన్ కమిటీ, వైట్ బాల్ క్రికెట్‌లో మాత్రం అతడికి డోర్స్ క్లోజ్ చేసినట్లే కనిపిస్తోందన్నాడు. గడిచిన నాలుగేళ్లలో పంత్ ఆడింది కేవలం ఒకే ఒక్క వన్డే కాగా, 2024 టీ20 వరల్డ్ కప్ విజయం తర్వాత పొట్టి ఫార్మాట్ జట్టులోనూ అతడు స్థానం కోల్పోయాడు.

**వరల్డ్ కప్ 2027 ప్లాన్స్.. గిల్ కెప్టెన్:**

2027 వన్డే ప్రపంచకప్‌ను దృష్టిలో పెట్టుకుని బీసీసీఐ ప్రణాళికలు వేస్తోందని ఆకాష్ చోప్రా తెలిపాడు. విండీస్‌తో జరిగే వన్డే సిరీస్‌కు శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా వ్యవహరించనుండగా, రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలు జట్టులో కొనసాగుతున్నారు. శ్రేయస్ అయ్యర్ ఆసియా గేమ్స్ లో టీ20 జట్టుకి కెప్టెన్ గా ఉండటంతో కేఎల్ రాహుల్‌కు వైస్ కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించారు. ఇక పంత్ లేకపోవడంతో ధ్రువ్ జురెల్ కీపింగ్ ఆప్షన్‌గా రేసులోకి వచ్చాడు.

**జైస్వాల్ జం గైక్వాడ్.. ఆకిబ్ నబీపై నజర్:**

భారత జట్టులో రిజర్వ్ ప్లేయర్ల కోసం తీవ్ర పోటీ నెలకొందని మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా పేర్కొన్నాడు.

రేసులో ఓపెనర్లు: యశస్వి జైస్వాల్, రుతురాజ్ గైక్వాడ్‌ల మధ్య విండీస్ సిరీస్‌లో తీవ్ర పోటీ ఉంటుందని, వీరికి వచ్చిన అవకాశాలను మిస్ చేసుకోకూడదని చూస్తున్నారు.

ఆకిబ్ నబీ ఎంట్రీ: సుదీర్ఘకాలంగా బెంచ్‌కే పరిమితమైన పేస్ బౌలర్ ఆకిబ్ నబీకి ప్లేయింగ్ ఎలెవన్ లో అవకాశం వస్తే చూడాలని ఉంది.

భారత్, వెస్టిండీస్ మధ్య 3 మ్యాచ్‌ల వన్డే సిరీస్ సెప్టెంబర్ 27న తిరువనంతపురంలో ప్రారంభం కానుంది. ఆ తర్వాత సెప్టెంబర్ 30న గౌహతిలో రెండో వన్డే, అక్టోబర్ 3న న్యూ చండీగఢ్‌లో ఆఖరి వన్డే జరగనున్నాయి.

# రోహిత్‌తో రచ్చ.. లక్ష్మణ్‌తో వార్: అజిత్ అగార్కర్‌పై బీసీసీఐ వేటు!



**హైదరాబాద్ పెన్ పవర్:** 2027 వన్డే ప్రపంచకప్‌కు ముందు భారత క్రికెట్‌లో సంచలనాలు చోటు చేసుకుంటున్నాయి. టీమిండియా చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్‌ను బాధ్యతల నుంచి తప్పించేందుకు బీసీసీఐ సిద్ధమైంది. మూడేళ్లలో నాలుగు ఐసీసీ ఫైనల్స్ చేరి, మూడు ట్రోఫీలు అందించిన ఘనమైన రికార్డు అగార్కర్ ప్యానెల్‌కు ఉన్నప్పటికీ, బోర్డులోని పెద్దలతో తీవ్ర విభేదాలు రావడంతోనే అతడిపై వేటు వేసేందుకు రంగం సిద్ధమైనట్లు తెలుస్తుంది.

**రోహిత్ తొలగింపుకు ప్లాన్.. అగార్కర్‌కు రివర్స్ షాక్:**

ఇంగ్లాండ్ తో సిరీస్ ముగిసిన వెంటనే రోహిత్ శర్మను వన్డేల నుంచి తప్పించాలని అజిత్ అగార్కర్ చూశాడు. 2027 వరల్డ్ కప్ లక్ష్యంగా యశస్వి జైస్వాల్‌ను వన్డేల్లో ఓపెనర్‌గా సిద్ధం చేయాలని, అందుకే రోహిత్‌కు రెస్ట్ ఇవ్వాలని భావించాడు.

ప్రజ్ఞాన్ ఓజాతో కబురు: రోహిత్ శర్మకు అత్యంత ఆప్తుడైన సౌత్ జోన్ సెలెక్టర్ ప్రజ్ఞాన్ ఓజాతో ఈ విషయాన్ని రోహిత్‌కు చెప్పించారు.

పెద్దలకు కంప్లైంట్: 2027 వన్డే వరల్డ్ కప్ ఆడాలని పట్టుదలతో ఉన్న రోహిత్ శర్మ, బీసీసీఐలోని ఒక పవర్‌ఫుల్ అడ్మినిస్ట్రేటర్‌ను కలిసి సెలెక్టర్ల తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాడు.

అగార్కర్‌కు చెప్పకుండానే ప్రకటన: అగార్కర్‌కు కనీసం సమాచారం ఇవ్వకుండానే బీసీసీఐ.. రోహిత్ శర్మ రిటైర్మెంట్ వార్తలను ఖండిస్తూ అధికారిక ప్రకటన రిలీజ్ చేసింది. ఇది తనను తీవ్రంగా అవమానించడమేనని అజిత్ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం.

**వీవీఎస్ లక్ష్మణ్‌తో అగార్కర్ డైరెక్ట్ వార్:**

సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (జశీజు) హెడ్ వీవీఎస్ లక్ష్మణ్‌తో అజి అగార్కర్‌కు కూడా పొసగడం లేదని వార్తలు ఒక్కసారిగా వెలుగులోకి వచ్చాయి.

ఆసియా గేమ్స్ వివాదం: ఆసియా గేమ్స్‌కు మెయిన్ టీమ్‌ను పంపాలా వద్దా అనే విషయంలో ఇద్దరి మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. లక్ష్మణ్ అత్యుత్తమ జట్టును పంపాలని కోరగా, ఆసియా గేమ్స్‌కు ద్వితీయ శ్రేణి జట్టు సరిపోతుందని అగార్కర్ పేర్కొన్నాడు.

ఇండియా ఏ షెడ్యూలింగ్ పై రచ్చ: శ్రీనగర్‌లో జరిగే ఇరానీ కప్, పుదుచ్చేరిలో జరిగే ఇండియా-ఎ మ్యాచ్‌ల తేదీలు ఒకేసారి రావడంపై వీవీఎస్ లక్ష్మణ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే ఆటగాళ్ల గాయాల జాబితా మీడియాకు లీక్ కావడం కూడా ఇద్దరి మధ్య గొడవ మరింత పెరిగేలా చేసింది.

**రివ్యూ మీటింగ్‌కు డుమ్మా.. కథ ముగిసింది:**

ఇంగ్లాండ్ పర్యటన డిజాస్టర్ కావడంపై చర్చించేందుకు ముంబైలో జరిగిన అత్యంత కీలకమైన బీసీసీఐ రివ్యూ మీటింగ్‌కు చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ హాజరుకాకపోవడం తీవ్ర వివాదానికి దారి తీసింది. దీంతో బోర్డు పెద్దలు అగార్కర్‌ను తప్పించి, కొత్త చీఫ్ సెలెక్టర్‌ను నియమించాలని ఫిక్స్ అయ్యారు. దిగ్గజ ప్లేయర్ల రిటైర్మెంట్ లేదా కొనసాగింపు బీసీసీఐ బోర్డు చేతుల్లోనే ఉంటుందని, సెలెక్టర్లకు ఆ అధికారం లేదనే విషయాన్ని ఈ ఘటన మరోసారి నిరూపించింది.

# బయోపిక్స్ లో అనుష్క శెట్టికి అవకాశమే లేదా?







దక్షిణాది చిత్రసీమలో లేడీ సూపర్ స్టార్ గా తనకంటూ చెరగని ముద్ర వేసుకున్న నటి అనుష్క శెట్టి. నాయికా ప్రాధాన్యమున్న చిత్రాలకు చిరునామాగా బాక్సాఫీస్ వద్ద రికార్డులు తిరగరాసిన ఘనత స్వీటీది. -అరుంధతి-, -బాహుబలి-, -భాగమతి లాంటి సినిమాలతో గంభీరమైన నటనను ప్రపంచానికి చాటిచెప్పిన అనుష్క కెరీర్‌లో పెద్ద లోటు స్పష్టంగా కనిపిస్తోంది. ప్రస్తుతం ట్రెండ్‌గా మారిన బయోపిక్ చిత్రాల్లో ఇప్పటివరకు అనుష్కకు అవకాశం రాకపోవడం..కనీసం ఆమె పేరు పరిశీలనలోకి కూడా లేకపోవడం విచారకరం.

కొన్నేళ్లుగా భారతీయ చిత్ర పరిశ్రమలో బయోపిక్స్ హవా నడుస్తోంది. క్రీడాకారులు, రాజకీయ నాయకులు, సినీ ప్రముఖులు , చారిత్రక నటీమణుల నిజ జీవిత కథలను వెండితెరపై ఆవిష్కరించేందుకు దర్శక, నిర్మాతలు పోటీ పడుతున్నారు. తోటి కథానాయికలు నిజ జీవిత పాత్రల్లో ఒదిగిపోతూ జాతీయ అవార్డులు, ప్రశంసలు అందుకుంటుంటే? అనుష్క లాంటి సీనియర్ పేరు ఏ బయోపిక్ రేసులో ఎక్కడా వినిపించకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది.గతంలో అనుష్క రుద్రమదేవి చిత్రంలో కాకతీయ వీరనారిగా నటించినా? అది చారిత్రక నేపథ్యం ఉన్న సినిమాటిక్ యాక్షన్ డ్రామాగా మాత్రమే నిలిచింది తప్ప స్వచ్ఛమైన బయోపిక్‌గా గుర్తింపు పొందలేదు. నిజమైన వ్యక్తిత్వాలు, కాలానికి తగిన మానవీయ కోణాలు, మానసిక సంఘర్షణలతో కూడిన బయోపిక్ పాత్రలు స్వీటీ ఖాతాలో పడలేదు.

ఇండస్ట్రీలో ప్రాజెక్టుల ఎంపిక విషయంలో అనుష్కను లార్జర్ ద్యాన్ లైఫ్, ఫాంటసీ, రాయల్ పాత్రలకే పరిమితం చేస్తున్నారా? అనే అనుమానం కలుగుతోంది. ఈ పరిస్థితికి అనేక కారణాలు ఉండొచ్చని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అనుష్క ఇటీవలి కాలంలో సినిమాల ఎంపికలో వేగం తగ్గించి సెలెక్టివ్‌గా వ్యవహరిస్తుంది. మరోవైపు దర్శకులు కూడా ఆమె స్టార్‌డమ్‌కు తగ్గ బయోపిక్ స్క్రిప్ట్‌లను రూపొందించడంలో విఫలమవుతున్నారు. అనుష్క గంభీరమైన రూపంతో పాటు -విక్ర మార్కుడు-, -వేదం- లాంటి చిత్రాల్లో చూపించిన వైవిధ్యమైన నటనను మర్చిపోయి కాస్ట్యూమ్ డ్రామాలకే ఆలోచించడం దర్శకుల దృష్టి లోపంగానే భావించాలి.నటిగా అనుష్క సామర్థ్యం ఎలాంటిందో? ప్రత్యేకంగా చెప్పాల్సిన లేదు. -సైజ్ జీరో- కోసం శరీరాన్ని మార్చుకున్న తీరు, -వేదం-లో సరోజగా చూపించిన భావోద్వేగాలు ఆమెలోని నటనా పటిమకు నిదర్శనాలు. నిజ జీవిత పాత్రను భుజాలపై మోసి దానికి ప్రాణప్రతిష్ఠ చేయగల అన్ని అర్హతలు, ఆత్మవిశ్వాసం ఆమెకు పుష్కలంగా ఉన్నాయి. అయినా? గొప్ప బయోపిక్‌లో నటించే అవకాశం అనుష్క తలుపు తట్టకపోవడం టాలీవుడ్‌లోనే కాక సౌత్ ఇండియాలోనే ఒక లోటుగా చెప్పొచ్చు.అనుష్క శెట్టి లాంటి దిగ్గజ నటి కెరీర్ పరిపూర్ణం కావాలంటే ఆమె ఖాతాలో క్లాసిక్ బయోపిక్ చేరడం అవసరం. ఇప్పటికైనా దర్శక, రచయితలు మూస ధోరణి పాత్రలకే పరిమితం కాకుండా అనుష్క నటనా పరిణతికి సరిపోయే బయోపిక్ కథలతో ముందుకు రావలసి ఉంది. లేడీ సూపర్‌స్టార్‌గా చరిత్ర సృష్టించిన అనుష్క శెట్టి గొప్ప నిజ జీవిత పాత్ర ద్వారా వెండితెరపై మళ్లీ విశ్వరూపం చూపించాలని అభిమానులు, సినీ ప్రేమికులు ఆశిస్తున్నారు.

Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publications D.No: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Prakasam, Andhra Pradesh - 523001 And Published At published at D V RAO, FLAT NO: 402, VIGNESWARA PRANATHI REDDY TOWERS, OPP. BHARAT PETROLBUNK, VIDYANAGAR, TIRUPATI Dist.,editor GANTYADA APPARAO. PRGI Registration No. "APTEL/25/A4409" e-mail :editorpenpower@gmail.com, Mobile: 9059465965